



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 278 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 14 జూన్ 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 278 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 14 JUNE 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

# పేర్ని నాని పాపం పండింది..
# అవినీతి సొమ్ము కక్కిస్తాం

- మాజీ మంత్రి పేర్ని నానిపై కొల్లు రవీంద్ర ఫైర్
- తప్పు చేసిన వారిని చట్టం వదిలిపెట్టదని తీవ్ర హెచ్చరిక
- టిడ్కో ఇళ్లు, సీఆర్జెడ్ భూముల కేటాయింపులపై పేర్ని నానిని నిలదీత
- మెడికల్ కాలేజీ భూ సేకరణలో రూ.8 కోట్ల అవకతవకలు జరిగాయని ఆరోపణ
- పేర్ని నాని సానుభూతి రాజకీయాలకు కాలం చెల్లిందని విమర్శ



పెన్ పవర్ డెస్క్:వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నానిపై రాష్ట్ర గనులు, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పేర్ని నాని పాపం పండిందని, గత ఐదేళ్లలో ఆయన దోచుకున్న అవినీతి సొమ్మును కక్కిస్తామని, వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఘాటుగా హెచ్చరించారు. దమ్ముంటే విచారణకు సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు. “గత ఐదేళ్ల పాలనలో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసి, బందరు నియోజకవర్గాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించారు. ఇప్పుడు ఓటమి తర్వాత కూడా బుద్ధి రాలేదు. అరెస్ట్ భయంతో పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో పేర్ని నాని ఒక బ్రోకర్‌లా వ్యవహరించారు” అని కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు.

**అక్రమాల చిట్టా విప్పుతామన్న మంత్రి!**

పేర్ని నాని హయాంలో జరిగిన అక్రమాలను ఒక్కొక్కటిగా ప్రస్తావిస్తూ, వాటిపై త్వరలో పూర్తి ఆధారాలతో ప్రజల ముందుకొస్తామని మంత్రి తెలిపారు.

టిడ్కో ఇళ్ల నిర్లక్ష్యం: “పేదలపై నిజంగా ప్రేమ ఉంటే మచిలీపట్నంలో 6,400 టిడ్కో ఇళ్లను ఎందుకు పూర్తిచేసి లబ్ధిదారులకు అందించలేదు? ఐదేళ్లలో వాటిని పట్టించుకోకుండా ఇప్పుడు కబుర్లు చెబుతున్నారు” అని నిలదీశారు.

సీఆర్‌జెడ్ భూముల కేటాయింపులు: “2023లో బదిలీ అయిన తహసీల్దార్‌తో 2024లో ఎన్నికల ముందు సీఆర్‌జెడ్ భూముల్లో ఇళ్ల పట్టాలు ఎలా ఇప్పించారు? ఇది చట్టవిరుద్ధమని న్యాయస్థానాలు సైతం తప్పుబట్టాయి” అని కొల్లు రవీంద్ర గుర్తుచేశారు.

భూ సేకరణలో అవినీతి: “ఇళ్ల స్థలాల పేరుతో అధిక ధరలకు భూములు కొనుగోలు చేయించి, పేర్ని నాని, ఆయన అనుచరులు కమీషన్లు దండుకున్నారు. మచిలీపట్నం మెడికల్ కాలేజీ భూముల కొనుగోలు వ్యవహారంలో ఏకంగా రూ.8 కోట్ల మేర అవకతవకలు జరిగాయని కాగ్ నివేదిక కూడా స్పష్టం చేసింది. ఈ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపిస్తాం” అని హెచ్చరించారు.

బియ్యం కుంభకోణం: “పేదలకు అందాల్సిన 8000 బియ్యం బస్తాలను స్వాహా చేసి, ఇప్పుడు బుకాయించడం సిగ్గుచేటు. దీనిపైనా చర్యలు తప్పవు” అని అన్నారు.

**బందరు పోర్టుపై కుట్ర, కమీషన్ల దందా**

బందరు పోర్టు విషయంలో పేర్ని నానిపై కొల్లు రవీంద్ర మరింత తీవ్ర ఆరోపణలు చేశారు. “2006లోనే బందరు పోర్టును అమ్మేసేందుకు పేర్ని నాని ప్రయత్నించారు. అప్పుడు ప్రజల పోరాటంతోనే బందరు పోర్టును సాధించుకున్నాం. మరి గత ఐదేళ్లలో ఈ పోర్టును ఎందుకు పూర్తి చేయలేకపోయారు? పోర్టు నిర్మాణ పనులను నత్తనడకన సాగించి, కమీషన్లు దండుకున్నారు. ఇప్పుడు ఓడిపోయాక పోర్టుపై ప్రేమ ఒలకబోస్తున్నారు” అని ఎద్దేవా చేశారు. తమ కూటమి ప్రభుత్వం 2026 నాటికి బందరు పోర్టును పూర్తి చేసి చూపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బందరును పర్యాటక, క్రీడా కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. పోర్టు పూర్తయితే వేలాది మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు.

**అసెంబ్లీలో నిలదీస్తా**

“నియోజకవర్గానికి పట్టిన అతిపెద్ద శనిగ్రహం పేర్ని నాని. ఆయన సానుభూతి రాజకీయాలకు కాలం చెల్లింది. ప్రజలు తిరస్కరించినా ఆయనకు బుద్ధి రాలేదు. తప్పు చేసి ఇతరులపై బురద జల్లే ప్రయత్నం చేయడం సిగ్గుమాలిన చర్య. ఆయన అవినీతి చిట్టాను త్వరలో ప్రజల ముందు ఉంచుతాం. అసెంబ్లీలో కూడా చొక్కా పట్టుకుని నిలదీస్తా,” అని కొల్లు రవీంద్ర సంచలన వ్యాఖ్యలు చేశారు. తప్పు

వివరాలు 2లో..

## మొత్తం నాశనం కాకముందే ఒప్పందం చేసుకోండి

### ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్



పెన్ పవర్ డెస్క్: ఇజ్రాయెల్-ఇరాన్ ఉద్రిక్త పరిస్థితులపై అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్ చేసిన దాడులకు సంబంధించి తనకు ముందస్తు సమాచారం ఉందని తెలిపారు. ఇజ్రాయెల్ దాడుల్లో రివల్యూషనరీ గార్డ్స్ కమాండర్ హుస్సేన్ సలామీతో సహా అనేక మంది మరణించారని చెప్పారు. ఇకనైనా ఇరాన్ తిరిగి అణు ఒప్పందంపై చర్చలకు వస్తుందని ఆశిస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ పై ఇజ్రాయెల్ చేసిన

వివరాలు 2లో..

## లక్ష 50వేల మంది ప్రభుత్వ ఉద్యోగులకు షాకిచ్చిన ఏపీ సర్కార్..!



పెన్ పవర్ డెస్క్:ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెల్లగా ఒక్కో పథకం అమలును కొనసాగిస్తోంది. ఈ ఏడాది స్కూళ్లు తెరుచుకున్న వేళ అర్హులైన పిల్లల తల్లుల ఖాతాల్లోకి తల్లికి వందనం డబ్బు జూన్ 25 నాటికి అర్హుల ఖాతాల్లో జమ అవుతాయని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. తాను గత ప్రభుత్వంతో పోల్చితే ఏ స్కీములోనూ

వివరాలు 2లో..

## సుప్రీం తీర్పు’.. చంద్రబాబుకు చెంపపెట్టు

- కొమ్మినేనికి సుప్రీంలో ఊరట లభించడంపై జగన్ స్పందన
- అమరావతి మహిళలపై వ్యాఖ్యల కేసులో కొమ్మినేనికి సుప్రీంకోర్టులో ఊరట
- సీనియర్ జర్నలిస్టును వెంటనే విడుదల చేయాలన్న సుప్రీం ఆదేశాలు
- ఇది చంద్రబాబు నిరంకుశత్వానికి చెంపపెట్టు అన్న వైఎస్ జగన్
- ప్రజల దృష్టి మరల్చేందుకే చంద్రబాబు కృత్రిమ వివాదం సృష్టించారని ఆరోపణ
- కొమ్మినేనికి సంబంధం లేని వ్యాఖ్యలు ఆపాదించారని జగన్ విమర్శ
- సుప్రీం తీర్పుతో చంద్రబాబు కుట్ర బట్టబయలైందని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యల కేసులో సీనియర్ పాత్రికేయుడు, సాక్షి చానల్ న్యూస్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీంకోర్టులో ఊరట లభించడంపై వైసీపీ అధినేత జగన్ స్పందించారు. “సత్యమేవ జయతే” అంటూ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. “సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు గారిని వెంటనే విడుదల చేయాలంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు చంద్రబాబు గారికి పెద్ద చెంపపెట్టు. నిరంకుశంగా, అప్రజాస్వామికంగా, అరాచకంగా వ్యవహరిస్తున్న చంద్రబాబుకు న్యాయస్థానం గట్టిగా బుద్ధిచెప్పింది. ప్రాథమిక హక్కులకు, స్వేచ్ఛకు ఈ అరెస్టు తీవ్ర భంగకరమని కోర్టు చెప్పడం ముదావహం.

వివరాలు 2లో..

## సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేనికి సుప్రీంకోర్టులో భారీ ఊరట

- కొమ్మినేనిని వెంటనే విడుదల చేయాలని సుప్రీంకోర్టు ఆదేశం
- విడుదలకు సంబంధించిన నిబంధనలను ట్రయల్ కోర్టు పర్యవేక్షిస్తుందన్న ధర్మాసనం
- భవిష్యత్తులో మరోసారి అలాంటి వ్యాఖ్యలు చేయవద్దని కొమ్మినేనికి హెచ్చరిక



పెన్ పవర్ డెస్క్:సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. సాక్షి ఛానల్‌లో అమరావతి మహిళలను కించపరిచేలా చర్చా కార్యక్రమం నిర్వహించి, అనుచిత ప్రశ్నలు వేశారన్న ఆరోపణలపై అరెస్టయిన ఆయనను తక్షణమే విడుదల చేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. అయితే, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం చేయవద్దని ధర్మాసనం ఆయనను గట్టిగా హెచ్చరించింది.తన అరెస్ట్ ను సవాల్ చేస్తూ కొమ్మినేని శ్రీనివాసరావు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం, ఆయనకు అనుకూలంగా తీర్పు వెలువరించింది. కొమ్మినేనిని విడుదల చేయాలని ఆదేశిస్తూ, బెయిల్ మంజూరు చేసింది.

వివరాలు 2లో..

## నిజాయతీపరులైన జర్నలిస్టులకు ఈ తీర్పు వజ్రాయుధం లాంటిది

- ఏపీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీంకోర్టులో ఊరట
- కొమ్మినేని అరెస్ట్ అక్రమమని తేల్చిన సర్వోన్నత న్యాయస్థానం
- ఆయన్ను వెంటనే విడుదల చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ
- విశ్లేషకుడి వ్యాఖ్యలతో కొమ్మినేనికి సంబంధం లేదని కోర్టు స్పష్టీకరణ
- సుప్రీం తీర్పుపై వైసీపీ నేత రోజా హర్షం, రాజకీయ విమర్శలు
- నిజాయతీపరులైన జర్నలిస్టులకు ఇది వజ్రాయుధం వంటి తీర్పని రోజా వ్యాఖ్య

వివరాలు 2లో..



## 28 గంటల్లో బ్లాక్ బాక్స్ స్వాధీనం చేసుకున్నాం




- అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనలో కీలక పరిణామం
- ప్రమాదం జరిగిన 28 గంటల్లోనే ఫ్లైట్ డేటా రికార్డర్ (బ్లాక్ బాక్స్) లభ్యం
- ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) స్వాధీనం
- విచారణకు ఈ పరికరం అత్యంత సహాయకారి అన్న కేంద్ర మంత్రి
- కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఎక్స్‌లో వెల్లడి

వివరాలు 2లో..

## ఎయిర్ ఇండియా విమానానికి బాంబు బెదిరింపు..

### థాయ్‌లాండ్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్

- థాయ్‌లాండ్‌లోని ఫుకెట్‌లో అత్యవసర ల్యాండింగ్
- విమానంలో 156 మంది ప్రయాణికులు సురక్షితం
- బాంబు బెదిరింపు నోటు లభ్యం, దర్యాప్తు కొనసాగింపు
- విమానంలో పేలుడు పదార్థాలు లేవని ప్రాథమిక నిర్ధారణ



పెన్ పవర్ డెస్క్:థాయ్‌లాండ్‌లోని ఫుకెట్ నుంచి ఢిల్లీకి బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానంలో ఈరోజు ఉదయం తీవ్ర కలకలం రేగింది. విమానంలో బాంబు ఉందన్న బెదిరింపు రావడంతో అప్రమత్తమైన పైలట్, విమానాన్ని వెనక్కి మళ్లించి ఫుకెట్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ఆ సమయంలో విమానంలో 156 మంది ప్రయాణికులు ఉన్నారు.

ఏరోనాటికల్ రేడియో ఆఫ్ థాయ్‌లాండ్ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం... ఎయిర్ ఇండియాకు చెందిన ఏఐ 379 విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే పైలట్‌కు బాంబు బెదిరింపు గురించి సమాచారం అందింది. దీంతో ఆయన వెంటనే ఫుకెట్‌కు తిరిగి వెళ్లేందుకు అనుమతి కోరారు. ఫుకెట్

వివరాలు 2లో..

## ఇరాన్ సైనికాధికారులు, కీలక సైంటిస్టులను కడతేర్చిన ఇజ్రాయెల్

- ఇరాన్‌పై ‘ఆపరేషన్ రైజింగ్ లయన్’ చేపట్టిన ఇజ్రాయెల్
- అణు కేంద్రాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు
- ఇరాన్ ఆర్మీ చీఫ్ సహా పలువురు కీలక సైనికాధికారుల మృతి
- ఆరుగురు ప్రముఖ అణు శాస్త్రవేత్తలు కూడా హతం
- ఇరాన్, ఇజ్రాయెల్ గగనతలంపై విమాన సర్వీసుల దారి మళ్లింపు
- తీవ్ర పరిణామాలుంటాయని ఇరాన్ సుప్రీం లీడర్ హెచ్చరిక

పెన్ పవర్ డెస్క్:మధ్యప్రాచ్యంలో ఇప్పటికే నెలకొన్న ఉద్రిక్తతలు శుక్రవారం మరింత తీవ్రరూపం దాల్చాయి. ఇజ్రాయెల్ చేపట్టిన ‘ఆపరేషన్ రైజింగ్ లయన్’ పేరుతో జరిపిన భీకర దాడుల్లో ఇరాన్‌కు చెందిన పలువురు అత్యున్నత సైనికాధికారులు, కీలక అణు శాస్త్రవేత్తలు మరణించారు. ఈ ఘటనతో ఇరు దేశాల మధ్య వైరం తారాస్థాయికి చేరింది.

**‘ఆపరేషన్ రైజింగ్ లయన్’ వివరాలు**

శుక్రవారం తెల్లవారుజామున ఇజ్రాయెల్ ‘ఆపరేషన్ రైజింగ్ లయన్’ను ప్రారంభించింది. ఇందులో భాగంగా ఇరాన్



వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ఆయుష్షు మూలం మనసులోనే

దీర్ఘాయువు రహస్యం మనసులోనే దాగుందా? 115 ఏళ్ల వయసుతో ప్రపంచంలోనే అతి ఎక్కువకాలం జీవించి ఉన్న మహిళగా రికార్డు సృష్టించిన ఎథెల్ కేటర్‌హ్యామ్ ఇదే సూచిస్తున్నారు. వాదించక పోవటం.. ఎదుటివారు చెప్పింది విన్నా నచ్చింది చేయటమే తన దీర్ఘాయువు సూత్రమన్నది ఆమె నమ్మకం. ఇది మామూలు విషయంగా అనిపించినా ఇందులో ప్రశాంతత, ఆత్మ గౌరవం ధ్వనిస్తుండటం గమనార్హం. భావోద్వేగాల అదుపుతోనే ఇది సాధ్యం. దీనికీ దీర్ఘాయుష్షుకూ సంబంధం ఉంటుండటం మరింత విశేషం.

శారీరకంగా జబ్బులు లేకపోవటమే కాదు. మానసికంగానూ బాగుంటేనే సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నట్టు. అప్పుడే చురుకుగా, హాయిగా జీవితాన్ని ఆస్వాదించగలం. కుటుంబ, సామాజిక సంబంధాలతో ఉన్నతిని సాధించగలం. ఇక్కడే భావోద్వేగాలను అదుపులో పెట్టుకునే నైపుణ్యం ప్రాధాన్యం సంతరించుకుంటోంది. రోజూ మనకు ఎన్నో భావాలు కలుగుతుంటాయి. అవి అంతటితోనే ఆగిపోవు. ఉద్వేగాలనూ కలిగిస్తాయి. అన్నిసార్లూ ఇవి సానుకూలంగానే ఉండకపోవచ్చు. ప్రతికూల భావోద్వేగాలూ మనసును అతలాకుతలం చేస్తుండొచ్చు. ఉదాహరణకు– పరీక్షలో ఫెయిల్ అయ్యారనుకోండి. లేదూ కోరుకున్న ఉద్యోగం దొరకలేదనుకోండి. మనసంతా విచారంతో నిండిపోతుంది. కొందరు దీన్ని తేలికగా తీసుకోవచ్చు. అంతటితోనే ముగింపు పలకొచ్చు. కొందరు విపరీతంగా స్పందించొచ్చు. నిరాశా నిస్పృహలకు లోనుకావొచ్చు. ఇలాంటి ప్రతికూల భావాలను, వీటికి స్పందించే తీరును సమన్వయం చేసుకోవటమే భావోద్వేగ నైపుణ్యం. అంటే భావాలను అర్థం చేసుకొని, వాటిని సమర్థంగా అదుపులో ఉంచుకోవటమన్నమాట. స్వీయ చైతన్యం కలిగుండటం, జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను ఎదుర్కొనే సామర్థ్యమూ దీనిలోని భాగమే. ఇది మానసిక ఆరోగ్యం మీదే కాదు, శారీరక ఆరోగ్యం మీదా ప్రభావం చూపుతుంది.

**ఆయుర్దాయానికి దన్ను ఇలా..**

మనం ఆయుష్షును చాలావరకూ శారీరక ఆరోగ్యంతోనే ముడిపెట్టి చూస్తుంటాం. కానీ మానసిక ఆరోగ్యమూ గణనీయ పాత్ర పోషిస్తుంది. మానసికంగా బాగున్నవారు మరింత ఎక్కువ కాలం.. హాయిగా జీవించే అవకాశమున్నట్టు పరిశోధనలు తెలియజేస్తున్నాయి. ఇందులో భావోద్వేగాలను అదుపులో పెట్టుకునే నైపుణ్యం అడుగడుగునా సాయం చేస్తుంది. ఇంతకీ ఇదెలా ఆయుష్షును పెంచుతుంది?

**ఒత్తిడి దూరం:** భావోద్వేగాల అదుపుతో కార్టిజోల్ వంటి ఒత్తిడి హార్మోన్ల మోతాదులు, ప్రభావాలు తగ్గుతాయి. ఫలితంగా కుంగుబాటు, ఆందోళన, భయాల వంటివీ తగ్గుముఖం పడతాయి. ఇది గుండె, మెదడు వంటి కీలక అవయవాలకూ మేలు చేస్తుంది. తరచూ కుంగుబాటు వంటి వాటికి గురయ్యేవారికి గుండెపోటు, పక్షవాతం ముప్పులు 6 రెట్లు ఎక్కువ. భావోద్వేగాల అదుపుతో వీటి ముప్పు తగ్గుతుంది. పరోక్షంగా ఆయుర్దాయమూ పెరుగుతుంది.

**రోగనిరోధక బలం:** మానసిక దృఢత్వంతో రోగనిరోధక వ్యవస్థ కూడా మెరుగవుతుంది. వీరిలో యాంటీబాడీలను తయారుచేసే టి కణాల వంటివి చురుకుగా పనిచేస్తాయి. అందువల్ల బ్యాక్టీరియా, వైరల్ ఇన్‌ఫెక్షన్ల ముప్పు తక్కువ. ఇన్‌ఫెక్షన్లు దాడిచేసినా సమర్థంగా ఎదుర్కోగలుగుతారు. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నవారు జబ్బుల నుంచి 1.14 రెట్లు ఎక్కువ వేగంగా కోలుకుంటున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.

**వాపు ప్రక్రియ తగ్గుముఖం:** కణ అంతర్గత వాపు ప్రక్రియ (ఇన్‌ఫ్లమేషన్) తగ్గటం మరో ముఖ్య విషయం. దీంతో మధుమేహం, అల్జీమర్స్, క్యాన్సర్ల వంటి జబ్బులు వచ్చే అవకాశమూ తగ్గుతుంది.

**జీవనశైలి:** మానసికంగా బాగున్నవారు వ్యాయామం, ఆరోగ్యకరమైన ఆహారం తినటం వంటి మంచి జీవనశైలిని పాటిస్తుంటారు. ఇది మొత్తంగా ఆరోగ్యాన్నీ మెరుగు పరుస్తుంది.

**సర్దుబాటు సామర్థ్యం:** భావోద్వేగ నైపుణ్యం మూలంగా ఇతరులతో సర్దుకుపోయే స్వభావమూ మెరుగవుతుంది. దీంతో ఇంటా బయటా కలివిడితనం ఇనుమడిస్తుంది. కుటుంబ, స్నేహ సంబంధాలూ పెరుగుతాయి. ఉద్యోగ, వృత్తి, వ్యాపారాల్లో రాణించటంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. ఆర్థికంగానూ వృద్ధి సాధిస్తారు. ఇవి మరింత మానసిక దృఢత్వానికీ తోడ్పడతాయి. ఇలా ఇదొక సానుకూల వలయంగా ప్రయోజనం కలిగిస్తుందన్నమాట.

**భావోద్వేగ నైపుణ్యాన్ని సాధించేదెలా?**

**అవగాహన:** భావోద్వేగాలను గుర్తించటం, అర్థం చేసుకోవటం చాలా ముఖ్యం. అప్పుడే వీటిని అదుపులో ఉంచుకోవటానికి, పైచేయి సాధించటానికి మార్గం సుగమమవుతుంది. ఉదాహరణకు– ఇంతకుముందు ఎవరి మీదైనా కోపాన్ని ప్రదర్శించినప్పుడు ఎలాంటి అనుభవం ఎదురైంది? వాళ్లు ఎలా బాధపడ్డారు? తమకు ఎంత క్షోభ కలిగింది? అనేవి అవగతమైతే ముమ్ముందు భావోద్వేగాలను అదుపులో పెట్టుకోవటానికి వీలుంటుంది.

**దయ, కరుణ:** మన చేతుల్లో లేనివాటికి చింతిస్తే ప్రయోజనం లేదు. దీంతో భావోద్వేగాలు అదుపు తప్పుతాయి. కాబట్టి తమను తాము దయతో చూసుకోవటం, బలాలు, బలహీనతలను గుర్తించటం.. తమను తాము క్షమించుకోవటం సాధన చేయాలి.

**అన్యోన్య అనుబంధాలు:** ఇవి ఒడుదొడుకుల్లో తమకు ఒకరు తోడున్నారనే భరోసా ఇస్తాయి. ధైర్యంగా ముందుకు సాగేలా ప్రోత్సహిస్తాయి. మానసిక సమతుల్యత చేకూరుస్తాయి. భావోద్వేగాలను నియంత్రించుకునే సామర్థ్యమూ అబ్బుతుంది.

**లక్ష్య సాధన:** జీవితంలో ఏదో ఒక ఆశయం, లక్ష్యం పెట్టుకోవటం.. దాన్ని సాధించటానికి ప్రయత్నిస్తుంటే తృప్తి కలుగుతుంది. పెద్ద పెద్ద లక్ష్యాలే కానక్కర్లేదు. చిన్నవైనా సరే. వీటిని క్రమంగా సాధిస్తుంటే ఆత్మ విశ్వాసం, నిబ్బరం ఇనుమడిస్తాయి.

**ధ్యానం:** గాఢంగా, లయబద్ధంగా శ్వాస తీసుకుంటూ చేసే ప్రాణాయామం, మనసు మీద దృష్టిని నిలిపే ధ్యానం ఎంతో మేలు చేస్తాయి. ఇవి ప్రతికూల ఆలోచనల నుంచి మనసును మళ్లించి సానుకూల భావాలు పెంపొందేలా చేస్తాయి.

**డైరీ రాయటం:** తాము ఎదుర్కొన్న ఘటనలను డైరీలో రాసుకుంటే ఎప్పుడెలా ప్రవర్తించామో అర్థం చేసుకోవటానికి తోడ్పడుతుంది. అసమంజసంగా స్పందించటాన్ని తెలుసుకోవటానికి, ముమ్ముందు అలా ప్రవర్తించకుండా ఉండటానికి దోహదం చేస్తుంది.

**సృజనాత్మక కళలు:** సంగీతం, చిత్ర లేఖనం, చేత్తో బొమ్మలు చేయటం వంటి సృజనాత్మక కళలు మనసులోని భావాలను బయటకు వెల్లడించటానికి, భారం తగ్గటానికి తోడ్పడతాయి. ప్రతికూల భావోద్వేగాలు క్రమంగా సానుకూలంగా మారతాయి.

**సమయ పాలన:** పనులను ఆయా వేళల ప్రకారం చేయటం, సమయాన్ని సమర్థంగా వినియోగించుకోవటం మరో మంచి పద్ధతి. ఇది అనవసరంగా ఆదుర్దా పడకుండా, భావోద్వేగాలు గతి తప్పకుండా చూసుకోవటానికి తోడ్పడుతుంది.

**ఓపెన్ మైండ్:** అవతలివారి కోణాన్ని వినటం వల్ల అభిప్రాయ భేదాలను గుర్తించటానికి వీలవుతుంది. భావోద్వేగాలు అదుపు తప్పకుండా చూసుకోవచ్చు. ఎదుటి వ్యక్తికి కనీస గౌరవం ఇవ్వటం ద్వారా వ్యక్తిగత దూషణలకు దిగకుండా చూసుకోవచ్చు.

# పేర్ని నాని పాపం పండింది.. అవినీతి సొమ్ము కక్కిస్తాం

- మొదటి పేజి తరువాయి

చేసిన వారు ఎంతటివారైనా చట్టం ముందు దోషులుగా నిలబెట్టి, శిక్ష పడేలా చేస్తామని, దోషులు ఎవరైనా కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ తనకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని, అవినీతిపరుల భరతం పడతామని అన్నారు.

# నిజాయతీపరులైన జర్నలిస్టులకు ఈ తీర్పు వజ్రాయుధం లాంటిది

ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీంకోర్టులో శుక్రవారం నాడు ఊరట లభించింది. ఆయన అరెస్టును అక్రమమైనదిగా సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. అంతేకాకుండా, శ్రీనివాసరావును తక్షణమే విడుదల చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఒక విశ్లేషకుడు చేసిన వ్యాఖ్యలతో కొమ్మినేనికి ఎటువంటి సంబంధం లేదని కూడా న్యాయస్థానం ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ఈ పరిణామంపై వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా స్పందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని గారి అరెస్టును అక్రమమని సుప్రీంకోర్టు తేల్చింది. వెంటనే విడుదల చేయాలంటూ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. విశ్లేషకుడి వ్యాఖ్యలతో సంబంధం లేదంటూ న్యాయస్థానం స్పష్టంగా పేర్కొంది. వాక్ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం రక్షణపై ఇది గట్టి సందేశం. సాక్షి టీవీపై విషప్రచారం చేసిన పచ్చ మీడియాకు చెంపదెబ్బ వంటిది. రెడ్ బుక్ రాజకీయాలకు సుప్రీంకోర్టులో గట్టి ఎదురు దెబ్బ తగిలింది. నిజాయతీపరులైన జర్నలిస్టులకు ఇది వజ్రాయుధంలాంటి తీర్పు" అని రోజా తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

# 28 గంటల్లో బ్లాక్ బాక్స్ స్వాధీనం చేసుకున్నాం

అహ్మదాబాద్‌లో గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ విమానానికి చెందిన బ్లాక్ బాక్స్‌ను అధికారులు నేడు స్వాధీనం చేసుకున్నారు. ఈ దుర్ఘటనలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీతో సహా మొత్తం 241 మంది ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ప్రమాద కారణాలను వెలికితీయడంలో ఈ బ్లాక్ బాక్స్ అత్యంత కీలకమైన ఆధారంగా మారనుంది.విమాన ప్రమాదాల దర్యాప్తు సంస్థ (ఏఏఐబీ) తెలిపిన వివరాల ప్రకారం, ఈ బ్లాక్ బాక్స్‌ను ప్రమాద స్థలానికి సమీపంలోని ఒక భవనం పైకప్పుపై కనుగొన్నారు. అహ్మదాబాద్‌లోని మేఘానినగర్ ప్రాంతంలో ఉన్న బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనం మెస్ సమీపంలో విమానం కూలిపోయిన సంగతి తెలిసిందే. "బ్లాక్ బాక్స్‌ను బిల్డింగ్ పైకప్పు మీద కనుగొన్నాం" అని ఏఏఐబీ అధికారులు వెల్లడించారు. ఈ విషయాన్ని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా ధ్రువీకరించారు.

ప్రమాదం జరిగిన 28 గంటల వ్యవధిలోనే ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) అధికారులు బ్లాక్ బాక్స్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారని మంత్రి తెలిపారు. ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక ప్రకటన చేశారు. ఈ బ్లాక్ బాక్స్ లభ్యం కావడం దర్యాప్తు ప్రక్రియలో చాలా ముఖ్యమైన ముందడుగు అని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

"అహ్మదాబాద్‌లోని ప్రమాద స్థలం నుండి 28 గంటల్లోపు ఫ్లైట్ డేటా రికార్డర్ (బ్లాక్ బాక్స్)ను ఏఏఐబీ స్వాధీనం చేసుకుంది. ఇది దర్యాప్తులో ఒక ముఖ్యమైన ముందడుగు. ఈ ఘటనపై విచారణకు ఇది గణనీయంగా సహాయపడుతుంది" అని మంత్రి తన పోస్టులో పేర్కొన్నారు.ప్రస్తుతం ఏఏఐబీ అధికారులు ఈ బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని డీకోడ్ చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఈ ప్రక్రియ పూర్తయితే ప్రమాదానికి సంబంధించిన అనేక ప్రశ్నలకు సమాధానాలు లభించే అవకాశం ఉంది.

# సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేనికి సుప్రీంకోర్టులో భారీ ఊరట

- మొదటి పేజి తరువాయి

కొమ్మినేని విడుదలకు సంబంధించిన అన్ని నిబంధనలు, ప్రక్రియలను సంబంధిత ట్రయల్ కోర్టు చూసుకుంటుందని జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్ లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది.

విచారణ సందర్భంగా కొమ్మినేని తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ దవే వాదనలు వినిపిస్తూ... సాక్షి ఛానల్ లో చర్చ సందర్భంగా కొమ్మినేని మహిళల పట్ల ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని... చర్చలో పాల్గొన్న ఒక ప్యానలిస్ట్ ఆ వ్యాఖ్యలు చేశారని కోర్టుకు తెలిపారు. దీంతో కోర్టు స్పందిస్తూ... పిటిషనర్ చేయని వ్యాఖ్యలకు ఆయనను ఎలా అరెస్ట్ చేస్తారని ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గిని ప్రశ్నించింది. దీనికి సమాధానంగా రోహత్గి స్పందిస్తూ... ప్యానలిస్ట్ అనుచిత వ్యాఖ్యలు చేస్తుండగా ఆయనను ప్రోత్సహించేలా కొమ్మినేని వ్యవహరించారని... గట్టిగా నవ్వుతూ ఉన్నారని చెప్పారు.

ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం... కొమ్మినేనికి అనుకూలంగా తీర్పును వెలువరించింది. ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. ఇతరులు చేసిన తప్పుకు ఆయనను అరెస్ట్ చేయడం సరికాదని స్పష్టం చేసింది.

# మొత్తం నాశనం కాకముందే ఒప్పందం చేసుకోండి

- మొదటి పేజి తరువాయి

దాడుల్లో అమెరికా పాల్గొనలేదని క్లారిటీ ఇచ్చారు.

"ఇప్పటికే ఇరాన్?లో చాలా మరణాలు, విధ్వంసం జరిగింది. కానీ ఈ మారణహోమాన్ని అంతం చేయడానికి ఇంకా సమయం ఉంది. ఇరాన్ ఇప్పటికైనా అణు ఒప్పందం చేసుకోవాలి. లేదంటే ఆ తర్వాత జరిగే దాడులు అత్యంత భయంకరంగా ఉంటాయి. ఇరాన్?లో ఒక మిగిలదు. ఒకప్పుడు ఇరాన్ సామ్రాజ్యంగా పిలువబడే దానిని కాపాడుకోవాలి" అని ట్రంప్ హెచ్చరించారు. ఇప్పటికే ఒప్పందం చేసుకోవాలని ఇరాన్?కు ఒక చాన్స్ ఇచ్చామని.. కానీ వారు దానిని సద్వినియోగం చేసుకోలేకపోయారన్నారు.ప్రపంచంలోనే అత్యంత ప్రాణాంతకమైన ఆయుధాలను అమెరికా తయారు చేస్తుందని, వాటిలో చాలా ఆయుధాలు ఇజ్రాయెల్ వద్ద కూడా ఉన్నాయని తెలిపారు. గతంలో కొంతమంది ఇరానియన్ తీవ్రవాదులు రెచ్చిపోయి మాట్లాడారు. కానీ చివరకు ఏమి జరగబోతోందో వారికి తెలియదు. వాళ్లందరూ ఇప్పుడు చనిపోయారని అన్నారు.ఇరాన్ తీసుకునే ఏ చర్యనైనా అమెరికా నిశితంగా గమనిస్తోందని తెలిపారు. అమెరికా తనను తాను రక్షించుకోవడంతో పాటు ఇజ్రాయెల్‌ను రక్షించుకోవడానికి సిద్ధంగా ఉందని నొక్కిచెప్పారు. ఇరాన్ పై ఇజ్రాయెల్ చేసిన దాడులను 'అద్భుతం' అని ట్రంప్ అభివర్ణించారు. ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని పరిమితం చేయాలని ట్రంప్ మరోసారి పునరుద్ఘాటించారు. కాగా, శుక్రవారం ఉదయం ఇజ్రాయెల్ 'ఆపరేషన్ రైజింగ్ లయన్' చేపట్టి ఇరాన్‌లోని అణు కేంద్రాలు, సైనిక కమాండ్ కేంద్రాలతో సహా దాదాపు 100 లక్ష్యాలపై మెరుపు దాడులు చేసింది. ఈ దాడిలో ఇరాన్ సైనిక, శాస్త్రవేత్తలకు చెందిన అనేక మంది అగ్ర నాయకులు కూడా మరణించారు. ఆరుగురు ప్రముఖ న్యూక్లియర్ సెంటిస్టులు మృతి చెందారు.

# ఎయిర్ ఇండియా విమానానికి బాంబు బెదిరింపు.. థాయ్‌లాండ్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్

- మొదటి పేజి తరువాయి

విమానాశ్రయ అధికారులు తక్షణమే స్పందించి, ఎయిర్‌పోర్ట్ కంటింజెన్సీ ప్లాన్‌ను అమలులోకి తెచ్చారు. బాంబు బెదిరింపుల సమయంలో అనుసరించాల్సిన నిర్దేశిత అత్యవసర నిబంధనల ప్రకారం ప్రయాణికులందరినీ సురక్షితంగా విమానం నుంచి దించివేసి, సురక్షిత ప్రాంతానికి తరలించారు.అనంతరం అధికారులు విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రాథమిక సోదాల్లో ఎలాంటి బాంబు లభ్యం కాలేదని తాజా సమాచారం ద్వారా తెలిసింది. అయితే, విమానంలో ఒక బాంబు బెదిరింపు నోటు దొరికిందని అధికారులు ధ్రువీకరించారు. ఆ నోటును ఎవరు రాశారు, దానిని ఎవరు గుర్తించారు అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఈ నోటును కనుగొన్న ప్రయాణికుడిని అధికారులు విచారిస్తున్నట్లు సమాచారం.

గత కొంతకాలంగా భారతీయ విమానయాన సంస్థలు, విమానాశ్రయాలకు నకిలీ బాంబు బెదిరింపులు వెల్లువెత్తుతున్న విషయం తెలిసిందే. గతేడాది తొలి పది నెలల్లోనే దాదాపు 1,000 వరకు ఇలాంటి తప్పుడు కాల్స్, సందేశాలు అందాయని, ఇది 2023లో నమోదైన సంఖ్య కంటే దాదాపు పది రెట్లు ఎక్కువని గణాంకాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజా ఘటన మరోసారి ఆందోళన కలిగించింది.రవాణా మంత్రిత్వ శాఖ మరియు ఫుకెట్ అంతర్జాతీయ విమానాశ్రయం అధికారులు అన్ని అవసరమైన భద్రతా చర్యలు తీసుకున్నామని, పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని వారు వెల్లడించారు.

# లక్ష 50వేల మంది ప్రభుత్వ ఉద్యోగులకు షాకిచ్చిన ఏపీ సర్కార్..!

- మొదటి పేజి తరువాయి

తక్కువ సొమ్ము లబ్ధిదారులకు అందించటం లేదని కూటమి సర్కార్ చెబుతోంది. ఇప్పటికే అప్పుల భారంతో మునిగిపోయామని అయినప్పటికీ తమ శక్తికి మించి హామీల అమలు కోసం పథకాలను ఒక్కొక్కటిగా ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు ఇప్పటికే అనేకమార్లు సీఎం చంద్రబాబు ప్రకటిస్తూ వచ్చారు. ఈ క్రమంలో ప్రభుత్వంపై పథకాల భారాన్ని తగ్గించేందుకు అడుగులు వేస్తోందని వెల్లడైంది. ఖజానాపై భారం తగ్గించేందుకు ఏపీలో వివిధ ప్రభుత్వ పథకాలను పొందుతున్న లక్షన్నర మంది ప్రభుత్వ ఉద్యోగులను లబ్ధిదారుల జాబితా నుంచి గుర్తించి తొలగించేసింది. దీంతో ఒక్కసారిగా ఉద్యోగులు షాక్ అవుతున్నారు.

గత ప్రభుత్వ హయాంలో లబ్ధిదారులుగా చేరి అనేక పథకాల ప్రయోజనాలను పొందుతున్న ప్రభుత్వ ఉద్యోగులను కూటమి ప్రభుత్వం టార్గెట్ చేసిందా అన్నట్లుగా పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం చంద్రబాబు ప్రభుత్వం అనర్హులైన ప్రభుత్వ ఉద్యోగులు లొసుగులను ఉపయోగించుకుని పథకాలను పొందుతున్నారని భావించటంతో అలాంటి వారిని ఏరిపారేయాలని స్థానిక అధికారులు, సచివాలయ సిబ్బందికి ఇప్పటికే తగిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. రానున్న కాలంలో మరింత మందిని ఇలా గుర్తించి పథకాలకు అనర్హులుగా ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. చంద్రబాబు ప్రభుత్వం కేవలం అర్హులకు మాత్రమే పథకాలను అందించటం ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై పడుతున్న ఆర్థిక భారాన్ని కొంత మేరకు తగ్గించవచ్చని భావించటమే ప్రస్తుత పరిణామాలకు కారణంగా తెలుస్తోంది. త్వరలోనే ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం స్కీమ్ కూడా స్టార్ట్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్న క్రమంలో బడ్జెట్లో దానికి కోసం కేటాయింపులకు తగ్గట్టుగా ఆదాయాలను సమకూర్చుకునేందుకు ఇలాంటి చర్యలకు పాల్పడుతోందనే అభిప్రాయాన్ని కొందరు వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ పథకాలకు అనర్హులుగా మారటం కొందరిని ఆవేదనకు గురిచేస్తోంది.

# సుప్రీం తీర్పు'.. చంద్రబాబుకు చెంపపెట్టు

- మొదటి పేజి తరువాయి

అమరావతి నిర్మాణం పేరిట వేల కోట్ల అవినీతి నుంచి, తన పాలనా వైఫల్యాల నుంచి, క్షీణించిన లా అండ్ ఆర్డర్ పరిస్థితులపై తీవ్రంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టిని మళ్లించడానికి తన ఎల్లో ముఠాతో కలిసి చంద్రబాబుగారు కృత్రిమ వివాదాన్ని సృష్టించారు. అబద్ధాలు, మోసాలతో కూడిన పాలననుంచి మళ్లించడానికి, తాను చేయని వ్యాఖ్యలను కొమ్మినేని గారికి ఆపాదించి, దానిచుట్టూ తన ఎల్లో గ్యాంగ్‌ద్వారా పథకం ప్రకారం విషప్రచారం చేయించారు.ద

వాటిని పట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా రౌడీయిజం చేశారు, ఆస్తులను ధ్వంసం చేశారు. మహిళల నిరసన పేరుతో ఒక ముసుగు వేసుకుని సాక్షి మీడియా యూనిట్ ఆఫీసులమీద, కార్యాలయాలమీద అరాచకంగా దాడులు చేయించారు. మీడియా స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని కాలరాశారు. చంద్రబాబుగారు తన తప్పును తెలుసుకోకుండా ఇంకా ఆ వ్యాఖ్యలను వైసీపీకి, సాక్షి మీడియాకు ఆపాదిస్తూ జుగుప్సాకరంగా మాట్లాడ్డంతోనే ఆయన రాజకీయ లబ్ధికోసం ఈ కుట్రపన్నారని అర్థం అవుతోంది. యాంకర్‌గా వ్యవహరించిన కొమ్మినేని గారికి విశ్లేషకుడి వ్యాఖ్యలతో ఏం సంబంధం అంటూ? ఇవాళ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆర్డర్ చంద్రబాబు కుట్రను బద్దలు చేసింది, ఎండగట్టింది. తద్వారా ఆంధ్రప్రదేశ్‌లో అక్రమ అరెస్టుల అంశం మరోసారి దేశం దృష్టికి వెళ్లింది. వక్రీకరణలు, అబద్ధాలు ఎల్లకాలం చెల్లుబాటు కావు.... సత్యమేవ జయతే" అంటూ జగన్ పేర్కొన్నారు.

# ఇరాన్ సైనికాధికారులు, కీలక సైంటిస్టులను కడతేర్చిన ఇజ్రాయెల్

- మొదటి పేజి తరువాయి

వ్యాప్తంగా ఉన్న అణు కేంద్రాలు, సైనిక స్థావరాలపై దాడులు జరిపినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా, ఇరాన్ ప్రధాన యురేనియం శుద్ధి కేంద్రమైన నతాన్జ్‌లో పలు భారీ పేలుళ్లు సంభవించినట్లు ఇరాన్ మీడియా వర్గాలు, ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. ఈ దాడుల నేపథ్యంలో ఇరాన్ నుంచి ప్రతీకార దాడులు జరగవచ్చనే ఆందోళనతో ఇజ్రాయెల్ దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితిని ప్రకటించి, తమ సైనిక బలగాలను మోహరించింది.

**మృతి చెందిన ఇరాన్ ఉన్నతాధికారులు**

ఇజ్రాయెల్ జరిపిన ఈ దాడుల్లో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) కమాండర్–ఇన్–చీఫ్ జనరల్ హొస్సేన్ సలామీ మరణించారు. 2019లో సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ చేత నియమితుడైన సలామీ, టెహ్రాన్‌లోని ఐఆర్‌జీసీ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిలో ప్రాణాలు కోల్పోయినట్లు తెలిసింది.ఈ దాడుల్లో మరణించిన వారిలో ఇరాన్ అత్యున్నత సైనికాధికారి, సాయుధ దళాల చీఫ్ ఆఫ్ స్టాఫ్ మేజర్ జనరల్ మొహమ్మద్ బఘేరి కూడా ఉన్నారు. సైనిక అధికార క్రమంలో సుప్రీం లీడర్ తర్వాత బఘేరి రెండవ స్థానంలో ఉండేవారు. మరో కీలక వ్యక్తి, ఖతమ్ అల్–అన్బియా రాష్ట్ర ప్రధాన కార్యాలయానికి నేతృత్వం వహిస్తున్న జనరల్ ఘోలం అలీ రషీద్ కూడా ఈ దాడుల్లో మరణించినట్లు సమాచారం. సుప్రీం లీడర్ సలహాదారు, ఐఆర్‌జీసీ మాజీ కమాండర్ అలీ షమా?నీ ఈ దాడిలో తీవ్రంగా గాయపడినట్లు ఇరాన్ స్థానిక వార్తా సంస్థలు నివేదించాయి.

**అణు శాస్త్రవేత్తల మరణం**

ఇజ్రాయెల్ దాడులు ఇరాన్ అణు కార్యక్రమాన్ని కూడా లక్ష్యంగా చేసుకున్నాయి. ఈ దాడుల్లో ఆరుగురు ప్రముఖ అణు శాస్త్రవేత్తలు మరణించారు. వారిలో అబ్దొల్‌హమీద్ మినౌచెహ్ర్, అహ్మద్‌రెజా జోల్ఫాఘరీ, అమీర్‌హొస్సేన్ ఫెక్షీ, మొతాలెబ్లిజాదే, మొహమ్మద్ మెహదీ తెహ్రాంచీ, ఫెరీడౌన్ అబ్బాసీ ఉన్నారు.

**వేల కిలోమీటర్ల ఆవల నుంచి గురితప్పకుండా...!**

వేల కిలోమీటర్ల ఆవల నుంచి కూడా ఇజ్రాయెల్ గురితప్పకుండా లక్ష్యాలను ఛేదించిన తీరు అచ్చెరువొందిస్తోంది. అపార్ట్ మెంట్లలో నివసిస్తున్న సైనికాధికారులు, సైంటిస్టులను అత్యంత కచ్చితత్వంతో హతమార్చినట్టు తెలుస్తోంది. అదే అపార్ట్ మెంట్లలో సాధారణ పౌరులు కూడా ఉంటున్నప్పటికీ, వారికి ఎలాంటి హాని జరగకుండా, టార్గెట్లను ఫినిష్ చేయడం ఇజ్రాయెల్ డిఫెన్స్ టెక్నాలజీకి అద్దం పడుతోంది. ఈ మేరకు కొన్ని ఫొటోలు ఇంటర్నెట్లో వైరల్ అవుతున్నాయి.

**ఇరాన్ ప్రతిస్పందన, అంతర్జాతీయ పరిణామాలు**

ఇజ్రాయెల్ చర్యలను ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ తీవ్రంగా ఖండించారు. ఇజ్రాయెల్ దుర్మార్గమైన, రక్తపాత చర్యలకు పాల్పడిందని, ఇరాన్‌పై జరిగిన ఈ నేరానికి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

ఈ దాడుల నేపథ్యంలో తక్షణ అంతర్జాతీయ స్పందనలు వెల్లువెత్తాయి. పలు విమానయాన సంస్థలు ఇజ్రాయెల్, ఇరాన్, ఇరాక్, జోర్డాన్ గగనతలాలపై విమాన సర్వీసులను దారి మళ్లించాయి. ఈ ఘటనతో పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం నెలకొంది, భవిష్యత్ పరిణామాలు ఎలా ఉంటాయోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

## చంద్రప్రభ వాహనంపై వెన్న చిన్ని కృష్ణుడు అలంకరణలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరుడు



**తిరుమల పెన్ పవర్ జూన్ 13 :** అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి 07.00 గంటలకు శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారు చంద్రప్రభ వాహనంపై వెన్న చిన్ని కృష్ణుడు అలంకారంలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి భక్తులను అనుగ్రహించారు. సా. 5.00 – 05.30 గం.ల మధ్య ఊంజల్ మండపంలోకి శ్రీవారు వేంచేపు చేశారు. సా.5.30-6.30 గం.ల మధ్య ఊంజల్ సేవ నిర్వహించారు. శుక్రవారం రాత్రి 07.00 గం.లకు చంద్రప్రభ ప్రభ వాహనంపై శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి భక్తులను అనుగ్రహించారు.

**జూన్ 14న రథోత్సవం :** జూన్ 14న శనివారం ఉదయం 09.00 గం.లకు రథోత్సవం జరుగుతుంది. వాహన సేవలో టిటిడి డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, అర్చకులు, శ్రీవారి సేవకులు,భక్తులు పాల్గొన్నారు.

పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా



### మానవ దైనందిన జీవితంలో

# యోగ నిరంతర ప్రక్రియ

### - డోన్ ఆర్డిఓ నరసింహులు



**కొలిమిగుండ్ల/ నంద్యాల, పెన్ పవర్ జూన్ 13 :** ప్రతి మనిషి జీవితంలో యోగ నిరంతర ప్రక్రియ కావాలని డోన్ రెవెన్యూ డివిజన్ అధికారి నర్సింహులు పేర్కొన్నారు. శుక్రవారం కొలిమిగుండ్ల మండలంలోని బెలూం గుహల ఆవరణలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా దాదాపు 1850 మందితో నిర్వహించిన యోగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, జిల్లా పర్యాటక అధికారి సత్యనారాయణ, ఆయుష్ సీనియర్ మెడికల్ అధికారి యశోదరతో పాటు పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డోన్ ఆర్డిఓ నరసింహులు మాట్లాడుతూ ప్రతి మానవుని దైనందిన జీవితంలో యోగా ప్రక్రియ నిరంతర సాధన కావాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని పుణ్యక్షేత్రాలలో నిర్వహించి భక్తులను, యాత్రికులను మమేకం చేసి యోగా కార్యక్రమంలో ఆరోగ్యాన్ని అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలన్న ప్రధానోద్దేశంతోనే జిల్లాలోని శ్రీశైలం, మహానంది తదితర పర్యాటక ప్రాంతాలలో యోగ విన్యాసాలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు ఈ క్రమంలోనే భాగంగా బెలూం గుహల ఆవరణలో దాదాపు 1850 మందితో యోగా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రపంచంలో రెండో అతిపెద్ద, దేశంలో పొడవైన గుహలుగా ప్రసిద్ధి చెందిన బెలూం గుహల ఆవరణలో యోగాసనాలు వేయడం ఆనందకరంగా ఉందన్నారు. బెలూం గుహలకు భౌగోళిక వారసత్వ ప్రదేశంగా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాచే గుర్తింపు దక్కడం విశేషమని ఆర్డిఓ పేర్కొన్నారు. జిల్లాలో దాదాపు 8 లక్షల మంది యోగాంధ్ర అప్లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆర్డీవో కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటరమణ మాట్లాడుతూ ఆహ్లాదకర వాతావరణంలో యోగాసనాలు వేయడం ఆనందకరంగా ఉందన్నారు. ఇలాంటి యోగా కార్యక్రమాలు ప్రతి వ్యక్తి నిత్యం ఆచరించి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని డిఎంహెచ్ఓ ఈ సందర్భంగా కోరారు. జిల్లా ఆయుష్ శాఖ యోగ ట్రైనర్లు ప్రోటోకాల్ ప్రకారం యోగాంధ్ర కార్యక్రమంలో వృక్షాసనము, వక్రాసనము, సేతు బందాసనం, తాడాసనం, ఉత్తాన పాదాసనము, పవనముక్తాసనము, అర్ధ చక్రాసనం, శలభాసనము, ఉష్టాసనం, పాదహస్తానము, దండాసనము మొదలైన ఆసనాలను వేయించారు. అలాగే కపాలభాతి, అనులోమ విలోమ, శీతలి, భ్రామరి మొదలైన విధానాలతో ప్రాణాయామం చేయించారు.






# ఇక నుంచి ప్రతి 3 నెలలకు ఒకసారి జాబ్ మేళా




**అనంతపురం పెన్ పవర్ జూన్ 13 :** అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఉద్యోగాల జాతర కనిపించింది. ఎమ్మెల్యే దగ్గుపాటి సారథ్యంలో స్కిల్ డెవలప్మెంట్, సీడాప్ ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఆర్ట్స్ కళాశాల ప్రాంగణం కిక్కిరిసిపోయి కనిపించింది. ఈ జాబ్ మేళా కార్యక్రమాన్ని ముందుగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు. మొత్తం 5వేల ఉద్యోగాలకు యువతీ, యువకులు రిజిస్ట్రేషన్ చేసుకోగా.. 3500మంది జాబ్ మేళాలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. కేవలం అనంతపురం అర్బన్ నియోజకవర్గం నుంచే కాకుండా ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చారు. మొత్తం 60 కంపెనీలు ఉద్యోగాల కల్పనకు ముందుకొచ్చాయి. ఉదయం నుంచి సాయంత్రం ఇంటర్వ్యూల ప్రక్రియ వేగంగా సాగింది. మొత్తం 1450మందికి ఉద్యోగాలు వచ్చాయి. జాబ్ మేళా అనంతరం సాయంత్రం ఎమ్మెల్యే దగ్గుపాటి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. ఇంటర్వ్యూలో పాల్గొన్న ప్రతి ఒక్క అభ్యర్థి భోజన సౌకర్యం కల్పించారు. అలాగే కంపెనీ ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సౌకర్యాలతో పాటు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుదల, తపన ఉంటే ఏదైనా సాధించవచ్చని.. 1998లో నేను రెండున్నర వేల వేతనంలో ఉద్యోగంలో చేరానని.. ఇప్పుడు 1500మంది ఉద్యోగులు పని చేస్తున్నారన్నారు. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన తాను ఇంత సాధించానన్నారు. విధి నిర్వహణంలో రాత్రి 1గంట వరకు మేల్కొన్న తెల్లవారుజామున 4.45కి లేచి తన కార్యకలాపాలు ప్రారంభిస్తానన్నారు. గత ఐదేళ్లలో జరిగిన నష్టాన్ని నివారిస్తూ రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నానన్నారు. అందుకే ఈ ఏడాది కాలంలోనే 7లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చాయని 7 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఐటీ, ఫార్మా, మ్యానిఫ్యాక్చరింగ్ యూనిట్లు ఏర్పాటు చేశారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు 20లక్షల ఉద్యోగాల కల్పిస్తామన్నారు. కరవు ప్రాంతమైన అనంతపురం జిల్లాకు ఆటోమొబైల్, సోలార్ ఇతర పరిశ్రమలు పెద్ద ఎత్తున వస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో ఇంటింటికీ ఒక సాఫ్ట్ వేర్ ఉండేలా చేశారని.. ఇప్పుడు ఇంటింటికీ ఒక ఎంటర్ ప్రెన్యూర్ కావాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. జిల్లాలో ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహించి పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు వివరించారు. జిల్లా కేంద్రంలో నిరుద్యోగ యువత ఎక్కువగా ఉన్నారని అందుకే సుమారు 60కంపెనీలతో ఈ జాబ్ మేళా నిర్వహించినట్లు తెలిపారు. ఇక నుంచి ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జీడీఎం సూర్యనారాయణ, ప్రతాపరెడ్డి, నారాయణస్వామి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పద్మశ్రీ, డిఆర్‌డిఏపిడి శైలజ, కమిషనర్ బాలస్వామి, కంపెనీల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాలకు ఆకర్షితులు కారాదు

### - సెట్కూరు సీఈఓ డా.కె.వేణుగోపాల్




**నంద్యాల పెన్ పవర్ జూన్ 13 :** జిల్లా యువజన సంక్షేమ శాఖ మరియు జిల్లా ఉపాధి కల్పనా శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల, కొమ్మెమర్రి, డ్.హుస్సేనాపురం, నంద్యాల జిల్లా నందు డ్రగ్స్ దుర్వినియోగం మరియు యోగాంధ్ర పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా సెట్కూరు సీఈఓ డా!! వేణుగోపాల్ గారు మాట్లాడుతూ కౌమార దశలో విద్యార్థులు చెడు వ్యసనాల వైపు ఆకర్షితులు అయ్యే ప్రమాదం ఉందని కావున యువత మంచి ఆరోగ్య అలవాట్లను కలిగి ఉండాలని డ్రగ్స్ వ్యాపారులు, విద్యార్థులు అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని వారిని డ్రగ్స్ వాహకులుగా వాడుకునే ప్రమాదం ఉందని, అటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, తాత్కాలిక ఆనందం కొరకు సరదాగా ప్రారంభించిన చెడు అలవాట్లే దుర్వ్యసనాలుగా మారుతాయి, వీటివల్ల ఆరోగ్యం దెబ్బ తినడం తో పాటు కుటుంబ సభ్యులతో పాటు సమాజంలో అనుబంధాలు తగ్గిపోయి, ఆర్థిక ఇబ్బందులు ఎదురు కొంటారని, జ్ఞాపక శక్తీ తగ్గి చదువు పట్ల అనాసక్తి కలుగుతుందని, ఉద్వేగాలు నియంత్రణలో ఉండవని కావున ప్రతి ఒక్కరు ఎదో ఒక క్రీడను హాబీగా అలవర్చుకుని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. యోగ మానసిక ఆరోగ్యాన్ని పెంపోందిస్తుందని ప్రతి రోజు విద్యార్థులు యోగ చేయడం అలవాటు చేసుకోవాలని తెలిపారు, కళాశాల ప్రధానాచార్యులు మరియు ఇతర అధ్యాపకులు యోగాంద్ర 2025 లో రిజిస్ట్రేషన్ ప్రక్రియను విద్యార్థులకు వివరించి, విద్యార్థులందరూ జూన్ 21 వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవం లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి పి.సోమ శివా రెడ్డి, కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ మురళి కృష్ణ, సెట్కూరు పర్యవేక్షకులు శ్యాం బాబు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

### బ్యాంకర్లు విద్యా రుణాలను

# సకాలంలో మంజూరు చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్



**తిరుపతి, పెన్ పవర్ జూన్ 13 :** వార్షిక జీవనోపాధి ప్రణాళిక ప్రకారం డిజిటల్ ఎంసిపి ద్వారా స్వయం సహాయక సంఘాలకు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్ బ్యాంకర్లను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా స్థాయి బ్యాంకర్స్ కమిటీ సమావేశం చైర్మన్ హెూదాలో జిల్లా కలెక్టర్, ఆర్బిఐ ఎల్డీఎం గిరిదర్, ఎల్డీఎం గుంటూరు రవి కుమార్, యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ సామంచి శర్మ, వివిధ బ్యాంకు అధికారులుతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ...వార్షిక జీవనోపాధి ప్రణాళిక ప్రకారం డిజిటల్ ఎంసిపి ద్వారా స్వయం సహాయక సంఘాలకు రుణాలు మంజూరు చేయాలని తెలిపారు. విద్యా హబ్ అయినా తిరుపతి జిల్లాలో పలు విశ్వవిద్యాలయాలు ఉన్నాయని, విద్యకు సంబంధించిన రుణాల విషయంలో ప్రత్యేక ప్రాధాన్యతవిస్తూ రుణాలు మంజూరు చేయాలని తెలిపారు. పిఎంఈజిపి పథకం రుణాలు మంజూరైన యూనిట్లు అన్ని గ్రౌండింగ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని ప్రైవేటు బ్యాంకులు రుణాల మంజూరు విషయంలో వెనకబడి ఉన్నాయని ఎలాంటి జాప్యం చేయకుండా రుణాలు మంజూరు చేయాలన్నారు. బ్యాంకర్లందరూ రుణాల మంజూరులో నిర్దేశించబడిన లక్ష్యాలను అందిపుచ్చు కోవాలని సూచించారు. జిల్లాలో వర్షాలు అధికంగా పడే అవకాశం ఉన్నందు వలన క్రాప్ లోన్ సంబంధించిన రుణాల విషయంలో బ్యాంకర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కౌలు రైతు కార్డుదారులకు క్రాప్ లోన్‌కి సంబంధించిన రుణాలను బ్యాంకర్లు సకాలంలో మంజూరు చేయాలని తెలిపారు. జిల్లాలో ఫైనాన్సియల్ లిటరసీ కార్యక్రమంలో భాగంగా డిజిటల్ లావాదేవీలపై ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రత్యేక శిబిరాలను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ ఆర్.బి.ఐ ఎల్డీఎం గిరిధర్, యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ సామంచి శర్మతో కలిసి అనువల్ క్రెడిట్ ప్లాన్ తిరుపతి 2025బి26 సంబంధించిన బుక్ రిలీజ్ చేశారు. ఈ సమావేశంలో నాబార్డ్ డి.డి.ఎం సునీల్, డిఆర్డిఏ పిడి శోభన్ బాబు, మెప్మా పీడీ రవీంద్ర, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువత ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకోవాలి

### - జిల్లా ఉపాధి కల్పనాధికారి పి.సోమ శివా రెడ్డి



**నంద్యాల పెన్ పవర్ జూన్ 13 :** జిల్లా ఉపాధి కల్పనా శాఖ మరియు జిల్లా యువజన సంక్షేమ శాఖ మరియు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ (ఐటిఐ), డోన్ నందుఉపాధి అవకాశాలు, వ్యక్తిత్వ వికాసం మరియు యోగాంధ్రపై అవగాహనా కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధి కల్పనాధికారి పి.సోమ శివా రెడ్డి మాట్లాడుతూ ఐటిఐ (ఐటిఐ) శిక్షణ పూర్తి చేసిన వారికీ ప్రభుత్వ రంగం తో పాటు ప్రైవేట్ రంగాల్లో కూడా పుష్కలమైన ఉద్యోగావకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్ ఉద్యోగాలని చిన్న చూపు చూడకూడదని వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అందులో చేరి అనుభవం పెంచుకోవాలని, తద్వారా భవిష్యత్తులు మరిన్ని ఉద్యోగ అవకాశాలు వస్తాయని, ఉద్యోగం చేస్తూ కూడా దూర విద్యా విధానం ద్వారా ఉన్నత విద్యను అభ్యసించవచ్చునని, స్వయంగా చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలనుకున్న వారికీ బ్యాంకు అధికారులతో మాట్లాడి లోన్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. యోగ మానసిక ఆరోగ్యాన్ని పెంపోందిస్తుందని ప్రతి రోజు విద్యార్థులు యోగ చేయడం అలవాటు చేసుకోవాలని తెలిపారు, కళాశాల ప్రధానాచార్యులు మరియు ఇతర అధ్యాపకులు యోగాంద్ర 2025లో రిజిస్ట్రేషన్ ప్రక్రియను విద్యార్థులకు వివరించి, విద్యార్థులందరూ జూన్ 21 వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవం లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెట్కూరు సీఈఓ డా!! వేణుగోపాల్ గారు, కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద రెడ్డి, సెట్కూరు పర్యవేక్షకులు శ్యాం బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.



### సూర్య ప్రభ వాహనంపై బద్రినారాయణ

# అలంకరణలో ప్రసన్న వేంకటేశ్వరుడు



**తిరుమల పెన్ పవర్ జూన్ 13 :** అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం 08.00 గం.లకు లకు శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారు సూర్య ప్రభ వాహనంపై బద్రినారాయణ అలంకారంలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి భక్తులను అనుగ్రహించారు. ఉదయం 05.00 గంటలకు శ్రీవారికి, అమ్మవార్లకు అభిషేకం ఏకాంతంగా నిర్వహించారు. అనంతరం 7.30 – 8.00 గం.ల మధ్య శ్రీవారిని వాహన మండపంలోకి వేంచేపు చేశారు. తదుపరి ఉ.8.00 – 9.00 గం.ల మధ్య సూర్య ప్రభ వాహనంపై స్వామి వారు వివరించారు. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం 5.30 – 6.30 గం.ల మధ్య ఊంజల్ సేవ జరుగనుంది. శుక్రవారం రాత్రి 07.00 గం.లకు చంద్రప్రభ ప్రభ వాహనంపై ప్రసన్న వేంకటేశ్వరస్వామి భక్తులను అనుగ్రహించనున్నారు.



**జూన్ 14న రథోత్సవం :** జూన్ 14న శనివారం ఉదయం 09.00 గం.లకు రథోత్సవం జరుగుతుంది. వాహన సేవలో టిటిడి డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, అర్చకులు, శ్రీవారి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హామీలపై సమీక్ష...






**తిరుపతి, జూన్13 పెన్‌పవర్ :** తిరుపతి తాజ్ హెూటల్ సమావేశ మందిరం నందు నేటి శుక్రవారం జాతీయ రహదారులు, పర్యాటక శాఖ, పౌరవిమాన యానం,అటామిక్ ఎనర్జీ, కోల్ గనుల శాఖలకు సంబంధించి ప్రభుత్వ హామీలపై సమీక్షించిన రాజ్యసభ అధ్యయన సందర్శన బృందం. పాల్గొన్న అధికారులు మరియు కెనరా బ్యాంక్ ప్రతినిధులు. ప్రభుత్వ హామీలపై రాజ్యసభ అధ్యయన సందర్శన బృందం సభ్యులు బీరేంద్ర ప్రసాద్ బైశ్య, నీరజ్ డాంగి, బాబుభాయ్ జెసంగ్‌బాయి దేశాయ్, ఆర్ గిరిరాజన్, మొహమ్మద్ నదిముల్ హక్ డా. మేధా విశ్రామ్ కులకర్ణి, ఆదిత్య ప్రసాద్, దర్శన్ సింగ్, లహర్ సింగ్ సిరోయా, జిగ్నేష్ సోలంకి.

## బెంగుళూరులోని టీటీడీ శ్రీవారి ఆలయాన్ని సందర్శించిన చైర్మన్ బీఆర్ నాయుడు దంపతులు

చైర్మన్‌కు పూర్ణకుంభ స్వాగతం పలికిన అర్చకులు, అధికారులు

ప్రత్యేక పూజలు చేసి...స్వామివారిని దర్శించుకున్న చైర్మన్ దంపతులు






**తిరుమల పెన్ పవర్ జూన్ 13 :** దర్శనాంతరం వేదమంత్రాలతో చైర్మన్ దంపతులను పట్టువస్త్రంతో సత్కరించి, ఆశీర్వదించిన అర్చకులు. అనంతరం అన్న ప్రసాదం కేంద్రంలో భక్తులకు అన్నవితరణ చేసిన చైర్మన్. ఆలయంలో పూజా విధానా లను గురించి, భక్తులకు కల్పిస్తున్న సదుపాయాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్న చైర్మన్.

## మామిడి మద్దతు ధరలు ఫ్యాక్టరీ వద్ద ప్రదర్శించాలి

టోకన్ల మంజూరులో పారదర్శకత ప్రకటించాలి

రైతు నాయకులపై దురుసుగా ప్రవర్తించిన ఎఫ్-3 యండిపై కఠిన చర్యలు తీసికోవాలి - మామిడి రైతుల సంక్షేమ సంఘ డిమాండ్



**చిత్తూరు జూన్ 13, (పెన్ పవర్) :** చిత్తూరు జిల్లాలో తోతాపురి మామిడి రైతులు ఎదుర్కొనే సమస్యలు సత్వరం పరిష్కారం చేయాలని మామిడి రైతు సంక్షేమ సంఘం సభ్యులు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం చిత్తూరు నందు కమిటీ కన్వీనర్లు జనార్దన్, హరిబాబు చౌదరి లు మీడియాతో మాట్లాడుతూ.. కలెక్టర్ ఆదేశాల మేరకు ఫ్యాక్టరీల వద్ద మామిడి ధరల పట్టిక ప్రదర్శించమని ఉత్తర్వులు ఇచ్చి 5రోజులు కావస్తున్నా నేటికీ పలువురు లెక్కలేని తనంతో వ్యవహరిస్తున్నారని తెలిపారు. ధరలు పట్టిక పెట్టని గుజ్జు యజుమానులపై తగు చర్యలు తీసికోవాలని డిమాండ్ చేశారు. పలు ప్రాసెసింగ్ యూనిట్లు టోకన్ల జారీలో ఇష్టారాజ్యంగా వ్యవహరస్తున్నారని, దీనిలో రాజకీయ జోక్యం నివారించాలని కోరారు.ఎఫ్-3 యజమాని రమేష్ రైతు నాయకులపై దురుసు ప్రవర్తన ను తీవ్రంగా ఖండిస్తున్నామని,అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.జిడి నెల్లూరు ఇన్ చార్జీ పిడి డిఆర్ డిఏ జిల్లా స్థాయి అధికారిగా వుంటూ జైన్ ఫ్యాక్టరీ వద్ద రైతుల టోకన్ లు పారద్రోయడం దుర్మార్గమని సంబందిత అధికారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రైతుకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని,లేనిచో ఆందోళనకు సమాయత్తం కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం కార్యదర్శి, మునిరత్నం నారయుడు, జిల్లా రైతు సంఘం నాయకులు ఉమాపతి నాయుడు, భారతీ,చంద్రశేఖర్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలి



**అన్నమయ్య పెన్ పవర్ జూన్ 13 :** శుక్రవారం మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో నెలవారీ నేర సమీక్షా సమావేశం జిల్లా అదనపు ఎస్పీ వెంకటాద్రి నిర్వహించినారు. ఈ సమావేశంలో ఇటీవల జిల్లా పరిధిలో చోటు చేసుకున్న ముఖ్య నేర సంఘటనలు, చీటింగ్ కేసులు, సైబర్ నేరాలు, దొంగతనాలు తదితర అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించబడింది.

## బంగారుపాళ్యం జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం ముగ్గురు మృతి

మృతి చెందిన టిడిపి రైతు సంఘాల అధ్యక్షుడు వక్కల రాజేంద్ర నాయుడు



**బంగారుపాళ్యం/పెన్ పవర్/జూన్ 13 :** బంగారుపాళ్యం మండల పరిధిలోని తిమ్మోజిపల్లి వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు దుర్మరణం పాలయ్యారు.శుక్రవారం ఉదయం సుమారు 7 గంటల సమయంలో బంగారుపాళ్యం మండలం తిమ్మోజిపల్లి గ్రామానికి చెందిన మండల టిడిపి రైతు విభాగమ అధ్యక్షుడు రాజేంద్ర నాయుడు,వ్యవసాయ అధికారి సాదరయ్య సర్వీస్ రోడ్డు నందు నడుచుకుంటూ వెళ్తుండగా పలమనేరు వైపు నుండి దూసుకొచ్చిన స్విఫ్ట్ డిజైర్ కారు ఢీకొట్టడంతో రాజేంద్రనాయుడు చెందాడు. కారులో ప్రయాణిస్తున్న వ్యక్తి కూడా ఘటన స్థలంలోనే మృతి చెందాడు.వ్యవసాయ అధికారి సాదరయ్య తీవ్ర గాయాల పాలవగా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు.స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న టిడిపి మండల ఎన్. పి జయ ప్రకాష్ నాయుడు, టీడీపీ నాయకులు,పోలీసులు మరియు టిడిపి నాయకులు సహాయం చర్యలు చేపట్టారు. గాయాలతో బయటపడి కారు డ్రైవర్ ఇచ్చిన సమాచారం మేరకు తిమ్మోజిపల్లి గ్రామ సమీపంలో నేషనల్ హైవే లో పలమనేరు నుండి వేలూరు సిఎంసి ఆసుపత్రికి వెళుతుండగా షిఫ్ట్ డిజైర్ వాహనం అదుపుతప్పి ప్రమాదం జరిగినట్లు తెలిపారు.

## ప్రపంచ రక్త దాత దినోత్సవం... ప్రతి ఒక్కరు రక్తదానం చేద్దాం







**కడప పెన్ పవర్ జూన్ 13 :** బాధితులలో భరోసా నింపుదాం, కలిసికట్టుగా బాధితులను కాపాడుదాం "ప్రపంచ రక్తదాత దినోత్సవము" లో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖా, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, APSACS వారి ఆదేశాల మేరుకు ఈ రోజు కడప టౌన్ నందు స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా, రీజినల్ బ్రాంచ్ మరియు ప్రభుత్వ రక్త నిధి, ప్రభ్వ సర్వోజన ఆసుపత్రి (GGH), కడప వారి సహకారం తో మెగా బ్లడ్ డొనేషన్ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారి శ్రీ డాక్టర్ K. నాగరాజు గారు మరియు బ్యాంకు చీఫ్ మేనేజర్, Sri.Krishna Kishore, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు క్షయ నివారణ అధికారి డాక్టర్ S. రవి బాబు గారు మరియు బ్యాంకు మేనేజర్ అనిల్ కుమార్, బ్లడ్ బ్యాంకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేంద్ర గారు, APSACS క్లస్టర్ ప్రోగ్రమ్మే అధికారి V. భాస్కర్, మెగా రక్త దాన శిబిరాన్ని ప్రారంభించారు. SBI 75 సంవత్సరాల వార్షికోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. "ప్రపంచ రక్తదాత దినోత్సవము" ప్రతి సంవత్సరము లగే ఈ ఏడాది కూడా జూన్ 14వ తేదీన నిర్వహించబడుతుంది. జూన్ 14వ తేదీన "కార్ల్ లాండ్ స్టైనేర్" జన్మ దినాన్ని పురుస్కరించుకొని 2004 వ సంవత్సరం నుండి ప్రతి ఏడాది ప్రపంచ వ్యాప్తంగా "ప్రపంచ రక్తదాత దినోత్సవము" ను నిర్వహిస్తున్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారి డాక్టర్ K. నాగరాజు మాట్లాడుతూ జూన్ 14వ తేదీన స్వచ్ఛంద రక్తదాతందలరీని కృతజ్ఞత పూర్యకంగా వారి సేవానిరతికి అభినందనలు తెలుపుటకు కార్యవ్రమాలు ఏర్పాటు చేయబడుతాయి. ఆరొగ్య వంతులైన 18సంవత్సరాల నిండిన 45 సంవత్సరాల శరీర బరువు కలిగిన 60సంవత్సరాల లోపు వారందరూ సంవత్సర కాలంలో 3 నుండి 4 పర్యాయములు రక్తదానం చేసేటట్లు అవగాహన కల్పించబడుతుంది. ప్రపంచ రక్తదాతల కార్యక్రమాన్ని ప్రభుత్వ సర్వజనని ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ మరియు ఈతర బ్లడ్ బ్యాంకు వారు వారం రోజుల పాటు స్వచ్ఛంద రక్తదానం చేయవలసినదిగా జిల్లా ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ K. నాగరాజు గారు మరియు జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు క్షయ నివారణ అధికారి డాక్టర్ రవి బాబు ఒక ప్రకటనలో తెలియజేయడమైనది. ప్రభత్వ గుర్తింపు పొందిన రక్తనిధిలో మాత్రమే సురక్షిత రక్తం అందుబాటులో ఉంటుంది. జూన్ 14 ప్రపంచ రక్తదాతల దినోత్సం - (World Blood Donors Day) కార్యక్రమానికి ప్రత్యేకమైన Theme కలదు.అదేమంటే "Give Blood, Give hope, together We save lives" ( ప్రతి ఒక్కరు రక్తదానం చేద్దాము, బాధితులలో భరోసా నింపుదాం, కలిసికట్టుగా బాధితులను కాపాడుదాం ) ఈ స్లోగన్ ను విస్తృతంగా ప్రచారం చేయాలి. 14.06.2025వ తేదీన రిమ్స్ బ్లడ్ బ్యాంక్ వారు స్థానిక ఎయిర్పోర్ట్ నందు ఉదయము 10గంటలకు రక్తదాతల అభినందన కార్యక్రమం జరుగురును.

### ఇందిరమ్మ కాలనీలో ఆర్‌ఓ ప్లాంట్‌కు

## భూమి పూజ చేసిన హరీష్ బాబు



**ధర్మవరం, పెన్ పవర్ జూన్ 13 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో, సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ధర్మవరం నియోజకవర్గంలోని ఇందిరమ్మ కాలనీలో పరిశుద్ధ త్రాగునీటి సరఫరా కోసం రివర్స్ ఆస్మోసిస్ (ఆర్‌ఓ) ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతోంది. ఈ సందర్భంగా శుక్రవారం కాలనీలో ఘనంగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ధర్మ వరం మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీవాసులకు పరిశుద్ధమైన త్రాగునీరు అందించడం మంత్రి ముఖ్య లక్ష్యం. ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షిం చేందుకు ఆయన అహర్నిశంగా శ్రమిస్తున్నారు. వారి మార్గదర్శకత్వంలో జరుగుతున్న ఈ ఆర్‌ఓ ప్లాంట్ నిర్మాణం ద్వారా కాలనీవాసులకు శాశ్వతంగా త్రాగునీటి సమస్యకు పరిష్కారం లభించనుంది, అని పేర్కొన్నారు. కాలనీవాసులు కూడా హర్షం వ్యక్తం చేస్తూ, శుద్ధి నీటి ప్లాంట్ ద్వారా మా ఆరోగ్య భద్రతకు తోడ్పాటు లభిస్తుంది. ఈ గొప్ప పనికి కారకులైన మంత్రి గారికీ, హరీష్ బాబుకీ మరియు సంస్కృతి స్వచ్ఛంద సంస్థకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, రవీంద్ర రెడ్డి, నాగార్జున, చిలకల సుధాకర్, పూలకుంట్ల మహేష్, నరసింహ యాదవ్, రాములు, అది రెడ్డి, కుళ్లాయప్ప నాగమణి, సరస్వతి, రాములమ్మ స్థానిక కాలనీవాసులు, సేవాసంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## డీఐ పిఆర్వో/ఏ.డికు ఆత్మీయ వీడ్కోలు, సన్మానం

- బదిలీపై వెళ్తున్న డివిజనల్ పిఆర్వో, సీనియర్ అసిస్టెంట్‌లకు వీడ్కోలు



**కడప, పెన్ పవర్ జూన్ 13 :** శ్రీ సత్యసాయి జిల్లా డీఐపిఆర్వోగా బదిలీపై పుట్టపర్తికి వెళుతున్న.. వైఎస్ఆర్ కడప జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ డీఐపిఆర్వో పి. వేణుగోపాల్ రెడ్డిని ఆ శాఖ అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. శుక్రవారం స్థానిక కాలెక్టరేట్ ప్రాంగణంలోని సమాచార పౌరసబంధాల శాఖ కార్యాలయంలో.. డీఐపిఆర్వోగా పనిచేసి సత్యసాయి జిల్లాకు బదిలీపై పి.వేణుగోపాల్ రెడ్డికి, డివిజనల్ పిఆర్వో మస్తాన్ సాహెబ్ లకు, అన్నమయ్య జిల్లాకు బదిలీపై వెళ్తున్న సీనియర్ అసిస్టెంట్ జయశాంత శరీఫా లకు ఆ కార్యాలయ అధికారులు, సిబ్బంది ఘనంగా ఆత్మీయ వీడుకోలు సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆయనకు పుష్పగుచ్చాలు అందించి దుశ్శాలువ, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ సందర్భంగా.. పలువురు అధికారులు, సిబ్బంది వారి మనోభావాలను వ్యక్తం చేస్తూ బదిలీ అయిన వారితో వారికి విధి నిర్వహణలో వారితో అనుభవాలు, అనుబంధాన్ని వ్యక్తం చేశారు. ఎలాంటి విమర్శలు, వివాదాలకు తావు లేకుండా.. శాఖాధిపతిగా డీఐ పిఆర్వో వేణుగోపాల్ రెడ్డి చేసిన సేవలు, డివిజనల్ పిఆర్వోగా మస్తాన్ సాహెబ్, సీనియర్ అసిస్టెంట్ జయశాంత శరీఫా లు విధుల్లో చేసిన సేవలను కొనియాడారు.

బదిలీపై వెళుతున్న ప్రాంతాల్లో విధుల్లో అత్యున్నత సేవలను అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డీఐపిఆర్వో వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. కడప కార్యాలయంలో విధి నిర్వహణలో సహాయ సహకారాలు అందించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు. మీ అందరి సహకారం, సమన్వయంతో ఇంతకాలం.. ఎలాంటి ఇబ్బందులు లేకుండా తన అధికార విధులను నిర్వర్తించగలిగానన్నారు. ప్రతి అధికారికి బదిలీ అనేది సర్వ సాధారణమే అయినా.. ఇన్ని సంవత్సరాల పాటు ఈ కార్యాలయంలో అందరితో కలిసి పనిచేసిన అనుభవం ఒక కుటుంబ వాతావరణాన్ని తలపించిందన్నారు. ఈ ప్రాంత వాతావరణం, ఇక్కడి మీడియా మిత్రుల అభిమానం, అధికారులు సిబ్బంది సమన్వయ సహకారం.. తనకు ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. ఈ సందర్భంగా డీఈఐఈ శ్రీనివాసరావు, డివిజనల్ పిఆర్వో సునీల్ సాగర్, పిఆర్వో రవికుమార్, ఏవీఎస్ నాగయ్య, రికార్డ్ అసిస్టెంట్ ఈశ్వరయ్య,ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు, టైపిస్టులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు తీర్పు చంద్రబాబుకు చెంపపెట్టు

- ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేలా సుప్రీంకోర్టు వ్యాఖ్యలు - సాక్షి కార్యాలయాలపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి



**అనంతపురం, పెన్ పవర్ జూన్ 13 :** సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ విషయంలో సుప్రీం కోర్టు తీర్పు సీఎం చంద్రబాబుకు చెంపపెట్టు అని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. సాక్షి టీవీ డిబేట్‌లో విశ్లేషకులు వ్యాఖ్యలు చేస్తే కొమ్మినేనిపై కేసు ఎలా పెడతారంటూ సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రశ్నించిందని, ఇది ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడమేనని అన్నారు. ఇటీవల డిబేట్‌లో విశ్లేషకుడు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలతో సాక్షికి, సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేనికి ఏ సంబంధం లేకపోయినా.. వాటిని ఆపాదిస్తూ తెలుగుదేశం పార్టీ నేతలు రాష్ట్ర వ్యాప్తంగా అలజడి సృష్టించారని పేర్కొన్నారు. ఇదే సమయంలో మాజీ సీఎం జగన్, ఆయన సతీమణి భారతిపై కూడా దుష్ప్రచారం చేశారన్నారు. కుట్రపూరితంగా వ్యవహరించి రాష్ట్ర వ్యాప్తంగా సాక్షి కార్యాలయాలు పై దాడి చేశారని, తక్షణం వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులు, అక్రమ కేసులతో ఏడాదిగా రాష్ట్రంలో నియంత పాలన సాగుతోందని మండిపడ్డారు. కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టులో కూటమి ప్రభుత్వం కనీస నిబంధనలు పాటించలేదన్న విషయం సుప్రీం కోర్టు తీర్పు ద్వారా స్పష్టమైందని తెలిపారు. రాష్ట్రంలో అమలవుతున్న రెడ్ బుక్ రాజ్యాంగానికి ఈ తీర్పు కచ్చితంగా చెంపపెట్టని, కోర్టు తీర్పుతో రాష్ట్ర ప్రభుత్వం చేసింది ముమ్మాటికీ అక్రమ అరెస్టే అని తేలిందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలన్న సుప్రీం వ్యాఖ్యలు రాష్ట్రంలో పరిస్థితికి అద్దం పడుతున్నాయని.. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలుచేయాలని డిమాండ్ చేశారు.

## ఏ.డి./డీఐ పిఆర్వోగా బాధ్యతలు స్వీకరించిన పద్మజ



**వైయస్సార్ కడప జిల్లా, పెన్ పవర్ జూన్ 13 :** సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా సహాయ సంచాలకులు (ఏ.డి.)గా పద్మజ శుక్ర వారం బాధ్యతలను స్వీకరించారు. అనంతరం అసిస్టెంట్ డైరెక్టర్ పద్మజ మాట్లాడుతూ.. చిత్తూరు జిల్లా లో సహాయ సంచాలకులు (ఏ.డి.)గా విధులు నిర్వహిస్తూ ప్రస్తుతం సాధారణ బదలీపై కడప జిల్లాకు రావడం జరిగిందన్నారు. ఈ జిల్లాలో ఏ.డీ.గా బాధ్యతలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సలహాలు, సూచనలు పాటిస్తూ.. శాఖా పరంగా, జర్నలిస్టుల సంక్షేమానికి, ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు, అధికార కార్యక్రమాలను మీడియా ద్వారా మరింత విస్తృతం చేస్తామన్నారు. ఈ కార్యాలయంలో అందరూ బాధ్యతాయుతంగా కలిసికట్టుగా కర్తవ్య నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నెరవేరుస్తూ జిల్లా అభివృద్ధిలో తమవంతు భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ సందర్భంగా ఏ.ఈ.ఐ.ఈ శ్రీనివాస రావు, డివిజనల్ పిఆర్వో సునీల్ సాగర్, పిఆర్వో రవికుమార్,ఏవీఎస్ నాగయ్య, రికార్డ్ అసిస్టెంట్ ఈశ్వరయ్య, ఇతర సిబ్బంది ఏడికి అభినందనలు తెలియజేశారు.

### 6149 వేదికల్లో నిర్వహించే యోగా కార్యక్రమాల్లో

## అందరూ భాగస్వాములు కావాలి

- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, పెన్ పవర్ జూన్,13 :** యోగాంధ్ర కార్యక్ర మంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా గుర్తించిన అన్ని వేదికల్లో ఈనెల 14న యోగా ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం యోగాంధ్ర నిర్వహణపై నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, తహసి ల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు తదితరులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ ఈనెల 14వ తేదీ శని వారం ఉదయం 07 గంటలకు జిల్లా వ్యాప్తంగా 6,149 వేదికల్లో నిర్వ హించే యోగా ప్రదర్శనలు నిర్వహించాలని, ఆ మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వేదికల వద్ద యోగా మ్యాట్లు, త్రాగునీరు, తదితర ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు,విద్యార్థులు, డ్వాక్రా మహిళలు, ఆన్లైన్ లో నమోదు చేసుకున్న యోగా ఔత్సాహికులు, యోగా శిక్షకులు చురుగ్గా ఈ కార్యక్ర మంలో పాల్గొనేలా ప్రోత్సహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. జిల్లాలో ఇంతవరకు యోగాంధ్ర కార్యక్రమం లో పాల్గొనేందుకు 10,91, 993 మంది తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, వీరందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ప్రతి మండలానికి మండల స్పెషల్ ఆఫీసర్ తో పాటు మెడికల్ ఆఫీసర్, ఆయుష్ డాక్టర్లను నియమించామని,వీరు యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్డీవోలు భరత్ నాయక్, సందీప్ కుమార్, జడ్పి సీఈవో నాసర రెడ్డి, సెట్కుర్ సీఈవో వేణుగోపాల్ పాల్గొన్నారు.

## భార్య ఇంటికి ఆభరణం!!

నేడు ప్రపంచ వివాహ దినోత్సవం... అప్పల రెడ్డి సింధు...



**కడప పెన్ పవర్ జూన్ 13 :**

భరించేది భార్య,
బ్రతుకు నిచ్చేది భార్య,
చెలిమి నిచ్చేది భార్య
చేరదీసేది భార్య
ఆకాశాన సూర్యుడు లేకపోయినా...
ఇంట్లో భార్య లేకపోయినా...
అక్కడ జగతికి వెలుగుండదు,
ఇక్కడ ఇంటికి వెలుగుండదు.
భర్త వంశానికి సృష్టికర్త
మొగుడి అంశానికి మూలకర్త,
కొంగు తీసి ముందుకేగినా...
చెంగు తీసి మూతి తుడిచినా...ముడిచినా..
తనకు లేరు ఎవరు సాటి
ఇలలో తను లేని ఇల్లు... కలలో....
ఊహకందని భావన...
బిడ్డల నాదరించి...
పెద్దల సేవలో తరించి
భర్తని మురిపించి..
మైమరపించి...
బ్రతుకు మీద ఆశలు పెంచి...
చెడు ఆలోచనలు త్రుంచి...
భ్రమరం లా ఎగురుతూ...
భర్త ను భ్రమల నుండి క్రిందకు దించుతూ...
కళ్ళు కాయలు కాచేలా...
భర్త జీవితాన పువ్వులు పూచేలా చేసిన
జీతం లేని పని మనిషి.
జీవితాన్ని అందించే మన మనిషి.
ఏమిచ్చి తీర్చుకోగలం భార్య రుణం
ఆమెకు భారం కాకుండా ఉండడం తప్ప..
ఒకరికి ఒకరు తోడు నీడ చిరకాలం.

బిడ్డల బాధ్యతలు తీరాక వృద్ధాప్యంలో నూతన వసంతం తోడు నీడ బంధం.

అదే భార్యకు మనమిచ్చే విలువైన ఆభరణం..

## కనుమరుగవుతున్న సంస్కృతి సంప్రదాయాలను అనుసరిద్దాం : హిందూ ధర్మ స్వరాజ్య

**నంద్యాల పెన్ పవర్ జూన్ 13 :** సమాజంలో కనుమరుగవుతున్న సంస్కృతి సంప్రదాయాలను అనుసరించేల హిందూ ధర్మ స్వరాజ్య సంస్థ వారు పలు దేవాలయాలు కేంద్రంగా దేవాలయాలు దేవాలయాల్లో దర్శనాలు కేవలం సంప్రదాయ దుస్తుల్లో మాత్రమే అనుమతించాలని డిమాండ్ చేస్తూ, వివిధ క్షేత్రాల్లో శుభ్రత లేకుండా ఉన్న దేవాలయాలను శుభ్రత చేసే కార్యక్రమాన్ని మొదలుపెట్టనున్నారని హిందూ ధర్మ స్వరాజ్య నిర్వాహకులు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో యువకులు ఎక్కువగా పాల్గొంటున్నారని వారు తెలిపారు. రాబోయే రోజుల్లో శుభ్రత లేని దేవాలయాలను శుభ్రం చేయడం, సంప్రదాయ దుస్తులలో మాత్రమే స్వామి వార్ల దర్శనం చేసుకోవాలని సూచించారు. మన సనాతన సంస్కృతి సంప్ర దాయాలను మనం మాత్రమే సంరక్షించుకోగలం అని ఈ కార్యక్రమాల్లో యువకులు చురుగ్గా పాల్గొనాలని వారు తెలిపారు.

## విద్యార్థుల నడుమ మాజీ ఎంపీటీసీ రాధాకృష్ణ జన్మదినోత్సవం



**పలమనేరు జూన్ 13,(పెన్ పవర్) :** గంగవరం మండలంలోని గుండుగల్లు పాఠశాల విద్యార్థుల మధ్యలో మాజీ ఎంపీటీసీ రాధాకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన కేక్ కట్ చేసి విద్యార్థులకు తినిపించారు. అలాగే కేకుతో బాటు అందరు విద్యార్థులకు బిస్కెట్లు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం తన జన్మదిన వేడుకలను ఇదే విధంగా విద్యార్థుల మధ్యలోనే నిర్వహించుకోవడం ఆనవాయితీగా పెట్టుకున్నానని, విద్యార్థులకు ఎటువంటి సహాయం కావాలన్నా తమ దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తానని ఆయన అన్నారు. ఇందులో ఆయన వెంట టీడీపీ నాయకులు చక్రపాణి, జయంత్, వేణు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ ట్రస్టులకు విరాళం



**తిరుమల పెన్ పవర్ జూన్ 13 :** టీటీడీకి శుక్రవారం రూ.20.50 లక్షలు విరాళంగా అందింది. తాడేపల్లిగూడేనికి చెందిన మాతురు పంచాక్షరి శ్రీ బాలాజీ ఆరోగ్య వర ప్రసాదిని పథకానికి రూ.10,00,116 విరాళంగా ఇచ్చారు. ఈ మేరకు దాతలు తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీలను అందజేశారు.

# ఎంపేడులో పోలీసు పికెటింగ్



**శ్రీకాళహస్తి. పెన్ పవర్. ప్రతినిధి. జూన్ 13 :** శ్రీకాళహస్తి మండలం ఎంపేడులో వ్యక్తిగత, రాజకీయ వివాదాల నేపథ్యంలో తరచూ గొడవలు జరుగుతున్నాయి. వీటిని అరికట్టేందుకు పోలీస్ పికెటింగ్ శుక్రవారం ఏర్పాటు చేశారు. ఎస్టీ కాలనీలో పూసల వ్యాపారం చేసే కుటుంబాల మధ్య వివాదాలు జరుగుతున్నాయి. రెవెన్యూ, పోలీసు అధికారులు గ్రామసభలు నిర్వహించి సయోధ్యకు ప్రయత్నించారు. ముందస్తు చర్యగా పికెటింగ్తో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్టు డీఎస్పీ నరసింహమూర్తి వెల్లడించారు.

## పాఠశాల ముందు మురుగునీరు పట్టించుకోని అధికారులు



**పెళ్ళకూరు,పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 13 :** తిరుపతి జిల్లా పెళ్ళకూరు మండలం పెళ్ళకూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాల ముందు, చిన్నపాటి వర్షానికి మురికి నీరు చేరడంతో అటు పాఠశాల ముందు డ్రైనేజీ కాలువ ఉండటంతో పిల్లలు బడికి వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలకి అంటువ్యాధులు ప్రబలతాయన్న ఆందోళనతో స్థానికులు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు ,నాయకులు పాఠశాల యందు పారిశుధ్యం లేకుండా చేసి పాఠశాల యందు పరిశుభ్రంగా ఉంచాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నవధాన్య సాగును పరిశీలించిన ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్




**వల్లూరు పెన్ పవర్ జూన్ 13 :** వల్లూరు మండలం పెద్దపుత్త పంచాయితీ లో గ్రామ సర్పంచ్ తాడిగుట్ల రాఘవరెడ్డిగారి పొలం లో పిఎండిఎస్ నవధాన్య సాగు విజిట్ చేసిన జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్ గారు మాట్లాడుతూ వరిలో ప్రధానంగా ప్రధాన పంట వేసే ముందుగా నవధాన్యాల సాగు చేసుకోవడం అనేక లాభాలు ఉంటున్నాయని రైతులకు వివరించడం జరిగినది ప్రధానంగా భూమిలో సారవంతం పెరుగును ప్రధాన పంటకు వచ్చే అధిక తెగులను అరికట్టవచ్చు భూమిలో ఉన్న సూక్ష్మజీవులకు ఆహారంగా పెంపొందించొచ్చు వీటివలన అధిక దిగుబడి తీసుకోవచ్చు వీటికి వినియోగించే ఎరువులను వాడకం తగ్గించుకోవచ్చు కాబట్టి ఇలాంటి పంటలు నవధాన్యాలు సాగు వేసుకోవడం వల్ల అనేక లాభాలు ఉన్నాయి కాబట్టి మన గ్రామంలో ఇంకా అధిక మోతాదులో నవధాన్యాల సాగు అనేది పెంచుకుంటే చాలా బాగుంటుంది అని వివరించడం జరిగినది. ఇదివరకే ఈ గ్రామంలో గ్రామ సర్పంచి రాఘవరెడ్డి గారిని ఆదర్శంగా తీసుకొని చుట్టుపక్కల రైతులు పిఎండిఎస్ సాగు చేయడం జరిగినది ఇకమీదట ఇక చాలామంది ఈ పద్ధతి చేయడానికి ముందుకు రావడం జరుగుతుంది అని గ్రామ సర్పంచ్ గారు వివరించడం జరిగినది ప్రధానంగా వరి సాగు చేసే ముందుగా ఘనజీవామృతం జీవామృతం తప్పనిసరిగా వాడుకోవాలి అలాగే వరిలో యాజమాన్య పద్ధతులను పాటిస్తే చాలావరకు పురుగులు తెగుళ్లు రాకుండా అరికట్టుకోవచ్చు పూర్తిస్థాయిలో వరిలో యాజమాన్య పద్ధతులు పాటించుకోవాలని రైతులకు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్ వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు




గ్రామ సర్పంచ్ రాఘవరెడ్డి గ్రామ రైతు బాలిరెడ్డి యంగ్ ప్రొఫెసర్ భరత్ కుమార్ రెడ్డి ఎన్ఎఫ్ఏ నరసింహారెడ్డి ఎంటి వెంకటరామిరెడ్డి యూనిట్ ఇన్చార్జి ఓబులయ్య చంద్రశేఖ ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ విజయలక్ష్మి ఓబులమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పేరూరు ప్రాజెక్టుకు హంద్రీనీవా నీరు అందించే పనులు మొదలు పెట్టండి

### జలవనరుల శాఖ మంత్రికి ఎమ్మెల్యే పరిటాల సునీత





**అనంతపురం పెన్ పవర్ జూన్ 13 :** హంద్రీనీవా కాలువ డిస్ట్రిబ్యూటరీలు, పండమేరు బ్రిడ్జి నిర్మించాలన్న సునీత సానుకూలంగా స్పందించిన మంత్రి నిమ్మల రామానాయుడు రాప్తాడు నియోజకవర్గంలో కీలకంగా ఉన్న అప్పర్ పెన్నార్ (పేరూరు) ప్రాజెక్టుకు హంద్రీనీవా నీరు అందించే పనులు ప్రారంభించాలని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రితో ఎమ్మెల్యే మర్యాద పూర్వకంగా భేటి అయ్యారు.

రాప్తాడు నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వీటిలో ప్రధానంగా.. అప్పర్ పెన్నార్ ప్రాజెక్ట్ (పేరూరు) పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం పెండింగ్ లో ఉన్న భూసేకరణ మొదలు పెట్టాలని.. గతంలో భూములిచ్చిన రైతులకు పరిహారం మంజూరు చేయాలన్నారు. హంద్రీనీవా కాలువ పరిధిలో 1.10లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలనే ప్రభుత్వ నిర్ణయం మేరకు డిస్ట్రిబ్యూటరీలు ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకోసం 17కోట్లతో తయారుచేసిన అంచనాలకు అనుమతులు ఇవ్వాలని కోరారు.

అలాగే పండమేరు వాగుపై రోడ్డు, బ్రిడ్జి నిర్మాణానికి 4.90కోట్లు నిధులు మంజూరు చేయాలన్నారు. గత ఏడాది భారీ వర్షాలకు తెగిపోయిన కనగానపల్లి సాగునీటి చెరువు మరమ్మతుకు నిధులు ఇవ్వాలన్నారు. నడిమివంకకు రక్షణ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు గురించి చర్చించారు. దీనిపై మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందించారు. ఇప్పటికే ఈ అంశాలు తన దృష్టికి వచ్చాయని.. వెంటనే అధికారులకు ఇందుకు సంబంధించిన ఆదేశాలిస్తామన్నారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబుతో కూడా చర్చించి.. పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పనులు చేపడతామని హామీ ఇచ్చారు.

## 'అనంత'లో దివ్యాంగులతో రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమం

**- పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో శనివారం ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు కార్యక్రమం నిర్వహణ**

**- లోటుపాట్లు లేకుండా తక్షణమే ఏర్పాట్లు పూర్తి చేయాలి - వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**



**అనంతపురం, పెన్ పవర్ జూన్ 13 :** ఈనెల 14వ తేదీన అనంతపురం నగరంలో దివ్యాంగులతో రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని, ఈ కార్యక్రమం కోసం లోటుపాట్లు లేకుండా తక్షణమే ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శుక్రవారం రాత్రి అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఈనెల 14వ తేదీన దివ్యాంగులతో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమంపై మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఆయా శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్రలో భాగంగా నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో శనివారం ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు దివ్యాంగులతో నిర్వహించే రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. యోగా చేసేందుకు వీలుగా పెరేడ్ గ్రౌండ్లో మ్యాట్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకోసం దివ్యాంగులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, ఆయా మండలాలు, గ్రామాల నుంచి దివ్యాంగులను తీసుకువచ్చేందుకోసం రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలని, వారిని జాగ్రత్తగా తీసుకువచ్చి, తీసుకువెళ్లేలా ఎక్కడ సమస్య రాకుండా అధికారులు పక్కా ప్రణాళికతో ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే జిల్లా అధికారులు, సిబ్బంది అందరూ ఐడి కార్డులను ధరించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కార్యచరణ ప్రణాళిక పూర్తిగా ఉండాలని, ప్రతి ఒక్కరూ ఉదయం 6:30 గంటలకల్లా పెరేడ్ గ్రౌండ్ కి చేరుకోవాలన్నారు. ఎలాంటి పార్కింగ్, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూసుకోవాలని, సెక్యూరిటీ పకడ్బందీగా ఉండాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులకు వ్యక్తిగతంగా సమాచారం ఇచ్చి కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని, ప్రోటోకాల్ ఏర్పాట్లు జాగ్రత్తగా చేయాలన్నారు. గ్రౌండ్ లో 4 ఎల్ఈడి స్క్రీన్స్, 10 మొబైల్ టాయిలెట్స్, మైక్ అరేంజ్మెంట్స్ చేయాలని సూచించారు. ఒకవేళ వర్షం వస్తే నగరంలోని ఇండోర్ స్టేడియంలో కార్యక్రమం నిర్వహించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యోగా చేయడం ద్వారా కలిగే ఉపయోగాలు గురించి దివ్యాంగులకు, ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు అర్థమయ్యేలా తెలియజేసేలా యోగాసనాలు చేయించాలన్నారు. కార్యక్రమానికి వచ్చే వారికోసం టిఫిన్, తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. గ్రౌండ్లో మెడికల్ క్యాంపులు, 108 వాహనం ఏర్పాటు చేయాలని, కార్యక్రమంలో పాల్గొనే వారికి అందించేందుకు సర్టిఫికెట్లను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం కోసం నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఆదేశించారు. రాష్ట్రస్థాయి దివ్యాంగుల యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సర్వం సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనేందుకు కోసం ఈనెల 14వ తేదీన మండలాలు, మున్సిపాలిటీలలోని సచివాలయాల్లో ట్రయల్ రన్ గా వెన్యూ రిహార్సల్స్ చేయాలని, ఈ విషయమై నియోజకవర్గ ప్రత్యేక అధికారులు మానిటర్ చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వినోద్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, ఆర్డీఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఆయుష్ అధికారులు, యోగా గురువులు, తదితరులు పాల్గొన్నారు.







తిరుపతి జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చము, మొక్కలు అందించి కలిసిన వివిధ శాఖాధికారులు

## టీటీడీకి శుక్రవారం రూ.20.50 లక్షలు విరాళం



**తిరుమల పెన్ పవర్ జూన్ 13 :** విజయవాడలోని ఫార్చ్యూన్ ఫైన్ జ్యువెలర్స్‌కు చెందిన శ్రీ కోమటి సునీల్ శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.10,50,001 విరాళం అందించారు. తాడేపల్లిగూడేనికి చెందిన శ్రీమతి మాతురు పంచాక్షరి శ్రీ బాలాజీ ఆరోగ్య వర ప్రసాదిని పథకానికి రూ.10,00,116 విరాళంగా ఇచ్చారు. ఈ మేరకు దాతలు తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీలను అందజేశారు.

## బాల కార్మిక రహిత భారతదేశాన్ని సాధిద్దాం

- ప్రగతి సంస్థ డైరెక్టర్ కె.వి.రమణ



**శ్రీకాళహస్తి. పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 13 :** ఆంధ్రప్రదేశ్ లో చేపట్టిన బాల కార్మికుల రెస్క్యూ ఆపరేషన్‌లో భాగంగా ఈరోజు బాలకార్మిక నిర్మూలనకై శ్రీకాళహస్తి పట్టణంలో ప్రత్యేకతనిఖీలు చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ చేపట్టిన బాల కార్మికుల నిర్మూలన ప్రోగ్రాంలో కార్మిక శాఖ అధికారులు, ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ, శ్రీకాళహస్తి పట్టణ పోలీసు, ఇతర లైన్ డిపార్ట్మెంట్స్ కలిసి శ్రీకాళహస్తి పట్టణంలో వివిధ వస్త్ర దుకాణాలు మరియు ఇతర హెూటల్స్‌లో బాల కార్మికులు ఎవరైనా పని చేస్తున్నారా అని తనిఖీలు చేశారు. బాల కార్మికులు ఎవరైనా ఉన్నారని అనుమానం కలిగిన చోట వారి వివరాలు తీసుకొని తదుపరి తగిన చర్యలు తీసుకున్నారు. ఈరోజు తనిఖీలు చేసిన కార్యక్రమంలో 18 ఇయర్స్ లోపు ఎనిమిది మందిని చైల్డ్ లేబర్‌గా పనిచేస్తున్నట్టు గుర్తించారు వారి వివరాలు అన్ని తనిఖీ చేసి తరువాత కార్మిక శాఖ అధికారులు దుకాణ యజమానులపై తదుపరి చర్యలు తీసుకుంటారు. ఈ సందర్భంగా ప్రగతి సంస్థ డైరెక్టర్ కె.వి.రమణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన చైల్డ్ లేబర్ రెస్క్యూ ఆపరేషన్ కార్యక్రమంలో భాగంగా దేశంలో ఎక్కడా కూడా 18 సంవత్సరాల లోపు పిల్లలు కార్మికులు పనిచేయకుండా, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని ప్రత్యేకంగా క్రై బెంగుళూరు వారి సహకారంతో ఈరోజు శ్రీకాళహస్తి పట్టణంలో బాల కార్మికులను గుర్తించి వారిని తిరిగి బడిలో చేర్పించడానికి ప్రత్యేక తనిఖీలు చేపట్టాము. ఈ కార్యక్రమం వల్ల ఎంతోమంది పిల్లలను బాల కార్మికుల నుండి విముక్తి పొందేలా చేసి వారి భవిష్యత్తుని మంచి మార్గంలో తీర్చిదిద్దుకోడానికి దోహదపడుతుందన్నారు. క్రై సంస్థతో కలిసి ప్రగతి సంస్థ తిరుపతి జిల్లాలో రేణిగుంట, ఏర్పేడు, శ్రీకాళహస్తి మండలాల్లల్లో పిల్లల హక్కులను కాపాడడానికి సుమారు 25 సంవత్సరాల నుండి పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మేము కూడా భాగస్తులై ఎంతోమంది పిల్లలను పని నుండి విముక్తి కల్పించి వారి బంగారు భవిష్యత్తుకు కారణం అవుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. బాల బాలికలను పని నుండి తప్పించి బడిలో చేర్పిస్తే వారు ఉన్నత స్థాయి చేరి వారి కుటుంబాన్ని, వారి గ్రామాన్ని మరియు దేశాన్ని కూడా అభివృద్ధి చేయడంలో వారి వంతు బాధ్యత వహిస్తారు అన్నారు. కాబట్టి సమాజంలో పిల్లలు ఎవరూ కూడా పనిచేయకుండా చూసుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్తులై బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ నుండి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ చిన్న లాలెప్ప, కార్మిక అధికారులు శ్రీమన్నారాయణ, రంగనాథం, ప్రవీణ్ కుమార్, ప్రగతి సంస్థ తిరుపతి జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజారెడ్డి, మండల్ కోఆర్డినేటర్స్ జయలక్ష్మి, సుభాష్, శిరీష, రామచంద్ర, ప్రభాకర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యానాది సంఘం అధ్యక్షుడు చందమామల కోటయ్య, కమ్యూనిటీ సోషల్ వర్కర్ మధు కుమార్, లత, డిసిపిఓ సిబ్బంది ముని కోకిల, రేణుక, సిర్ పి. ముని మోహన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## జులై 5న జాతీయ లోక్ అదాలత్

**జాతీయ లోక్ అదాలత్‌లో ఉచిత సత్వర సమన్యాయం పొందవచ్చును : జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ ఎం.ఎస్.భారతి**

**చిత్తూరు, పెన్ పవర్ జూన్ 13 :** జులై 5 న(శనివారం) దేశ వ్యాప్తంగా జరగనున్నా జాతీయ లోక్ అదాలత్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఎం.ఎస్.భారతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర న్యాయ సేవ అధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, సుప్రీంకోర్టు వారి ఆదేశాల మేరకు 2025 జులై 5 న జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల నందు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాజి మార్గం లో కేసులు పరిష్కరించుకోవడం వల్ల సమయము, ధనము అదా అవుతుందని తెలిపారు. లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు అని దాని పై ఆపిల్ ఉండదని తెలిపారు. లోక్ అదాలత్ లో అన్ని రకాల రాజి పడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ తగాదాలు,మోటార్ వాహనాల కేసులు,చెక్ బౌన్స్ కేసులు,EP, DVC,MC, బ్యాంక్ కేసులు, BSNL,PLP, మొదలగు కేసులను రాజి చేసుకోవచ్చునని, కక్షదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొవలని, జులై 5న నిర్వహించే లోక్ అదాలత్‌లో న్యాయ మూర్తులు,న్యాయ వాదులు,రెవిన్యూ, పోలీసు, బ్యాంకు అధికారులు, చిట్ ఫండ్ కంపిణి లు,భీమ సంస్థ ప్రతినిధులు, కక్షదారులు పాల్గొని జిల్లాలో ఎక్కువ కేసులు పరిష్కరించి చిత్తూరు జిల్లాను రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో ఉండేలా సహకరించాలని జడ్జి ఆ ప్రకటనలో తెలిపారు.

## డిజిపి హరీష్ కుమార్ గుప్తాను కలిసిన జిల్లా ఎస్పీ



**అన్నమయ్య పెన్ పవర్ జూన్ 13 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీగా పూర్తిస్థాయి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా హరీష్ కుమార్ గుప్తాని శుక్రవారం అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యా సాగర్ నాయుడు డిజిపి ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్పీ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఆసాంఘిక కార్యకలాపాలు లేకుండా పటిష్టమైన భద్రతలు ఏర్పాటు చేయాలని డిజిపి తనకు తెలియజేసినట్లు తెలిపారు.

# ప్రభుత్వ హామీల రాజ్యసభ అధ్యయన సందర్శన : బృందం చైర్మన్ డాక్టర్ ఎం.తంబి దురై





**తిరుపతి, పెన్ పవర్ జూన్13 :** ప్రభుత్వ హామీలపై రోడ్లు మరియు జాతీయ రహదారులు, పర్యాటక శాఖ, పౌరవిమాన యానం, అటామిక్ ఎనర్జీ, కోల్ గనుల శాఖ, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్మెంట్, కెనరా బ్యాంక్ మరియు పంజాబ్ నేషనల్ బ్యాంక్ కు సంబంధించిన అంశాలపై రాజ్యసభ అధ్యయన సందర్శన బృందం తిరుపతి తాజ్ హోటల్ నందు సమీక్ష నిర్వహించి సమావేశంలో వచ్చిన పలు అంశాలను రాజ్యసభ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లి సంబంధిత మంత్రిత్వ శాఖల ద్వారా పెండింగ్ అంశాల పరిష్కార దిశగా చర్యలు చేపడతామని కమిటీ చైర్మన్ డాక్టర్ ఎం తంబి దురై పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక తాజ్ హోటల్ నందు ప్రభుత్వ హామీల పై రాజ్యసభ అధ్యయనం సందర్శన బృందం చైర్మన్ ఆధ్వర్యంలో రోడ్లు మరియు జాతీయ రహదారులు, పర్యాటక శాఖ, పౌరవిమాన యానం, అటామిక్ ఎనర్జీ, కోల్ గనుల శాఖ, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్మెంట్, కెనరా బ్యాంక్ మరియు పంజాబ్ నేషనల్ బ్యాంక్ లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ కమిటీ ప్రభుత్వ హామీల పై రాజ్యసభ చే ఏర్పాటుచేసిన కమిటీ అని దీనికి రాజ్యసభ చైర్మన్ భారత ఉపరాష్ట్రపతి గారు ఉంటారని తెలిపారు. సాధారణంగా పలు నియోజకవర్గాలకు చెందిన రాజ్యసభ సభ్యులు వారి నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలైన పెండింగ్ ప్రాజెక్టులు నిధుల విడుదల నిరుద్యోగ సమస్య తదితర అంశాలపై ప్రశ్నిస్తుంటారని వాటిపై ప్రభుత్వం ఇచ్చిన హామీల పై వాటి అమలు సమీక్షించడానికి ఈ ప్రభుత్వ హామీల రాజ్యసభ అధ్యయన సందర్శన బృందం ఏర్పాటయిందని తెలిపారు. ఈ కమిటీ పలు రాష్ట్రాల సందర్శన చేసి సమీక్షిస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సందర్శన చేయడం జరిగిందని, గౌరవ రాజ్యసభ సభ్యులు పార్లమెంటు నందు పలు ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ అంశాలు, నిధులకు సంబంధించిన అంశాలు, తదితర వివరాలు అడుగుతూ ఉంటారని తెలిపారు. కార్యక్రమానికి ముందుగా సదరు కమిటీ గుజరాత్ రాష్ట్ర అహ్మదాబాద్ నందు ఎయిర్ ఇండియా విమాన ప్రమాద దుర్ఘటనలో పలువురు చనిపోయిన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు. గౌరవ భారత ప్రధానమంత్రి ఈ దుర్ఘటనపై మరియు బాధిత కుటుంబాలకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కు సంబంధించిన పలు అంశాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పెండింగ్ అంశాలపై చర్చించడం జరిగిందని సదరు సమీక్ష సమావేశం ఫలప్రదమైందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావలసిన నిధులు, పూర్తి కావల్సిన ప్రాజెక్టులు వాటికి సంబంధించి సమస్యలను వాటి వివరాలను రాజ్యసభ చైర్మన్ కు వివరిస్తామని పరిష్కార దిశగా చర్యలు చేపడతామని చైర్మన్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిధుల విడుదలకు, ప్రాజెక్టుల పురోగతికి, జాతీయ రహదారులు తదితర వాటి అభివృద్ధి కొరకు అండగా ఉండేందుకు సుముఖంగా ఉందని అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిధుల కొరత ఉన్నదని, ఏపీ అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం అని, దానికి నిధులకు అన్ని విధాలుగా అండగా కేంద్ర ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. దేశవ్యాప్తంగా పలు ప్రాజెక్టులు నిర్మాణం అవుతున్నాయని అందులో ఏపీలో కూడా పలు ప్రాజెక్టులు నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. కొన్ని అటవీ ప్రాంతాలలో జాతీయ రహదారులు విస్తరణకు అవకాశం లేని వాటిలో పర్మిషన్ లు రావడం కష్టమని తెలిపారు. మిగిలిన ప్రాంతాలలో రహదారుల అభివృద్ధికి పుష్కలంగా నిధులు కేటాయించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పెద్ద ఎత్తున శాటిలైట్ రహదారులు వస్తున్నాయని అందులో ముంబై నుండి చెన్నై కి ఆంధ్రప్రదేశ్ మీదుగా సదరు రహదారి వెళుతుందని తద్వారా చెన్నై రాష్ట్రమే కాకుండా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ జాతీయ రహదారుల వలన కృష్ణపట్నం పోర్టు బాగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. సదరు సమీక్ష సమావేశం ఫలప్రదమైందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావలసిన నిధులు, పూర్తి కావల్సిన ప్రాజెక్టులు వాటికి సంబంధించి సమస్యలను వాటి వివరాలను రాజ్యసభ చైర్మన్ కు వివరిస్తామని పరిష్కార దిశగా చర్యలు చేపడతామని చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా తిరుమల శ్రీవారి దర్శన భాగ్యం కల్పించడంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే కెనరా బ్యాంక్ పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ హామీలపై రాజ్యసభ అధ్యయన సందర్శన బృందం సభ్యులు బీరేంద్ర ప్రసాద్ బైశ్య, నీరజ్ డాంగి, బాబుభాయ్ జెసంగ్‌బాయి దేశాయ్, ఆర్ గిరిరాజన్,మొహమ్మద్ నదిముల్ హక్ డా, మేధా విశ్రామ్ కులకర్ణి, ఆదిత్య ప్రసాద్, శ్రీమతి దర్శన్ సింగ్, లహర్ సింగ్ సిరోయా, జిగ్నేష్ సోలంకి పాల్గొన్నారు. తిరుపతి జిల్లా జెసి శుభం బన్సల్, జిల్లా ఫారెస్ట్ అధికారి వివేక్, కెనరా బ్యాంక్ ఎండి కే.సత్యనారాయణ రాజు, సిజిఎం అలోక్ అగర్వాల్, సర్కిల్ హెడ్ పాండురంగ మితాంతయ, పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎండి అశోక్ చంద్ర, సీజీఎం సునీల్ కుమార్ చుగ్ పలువురు డీజీఎంలు వారి సిబ్బంది, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం పథకంపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, మంత్రి పయ్యావుల కేశవ్ సమావేశం



**అమరావతి పెన్ పవర్ జూన్ 13 :** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తిఅయిన నేపథ్యంలో సూపర్ సిక్స్ హామీల్లో ప్రధానమైన "తల్లికి వందనం" పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రారంభించింది. తల్లికి వందనం పథకం నిధులు విడుదల నేపథ్యంలో శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లికి వందనం పథకంను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు.

## మెయిన్ బ్రాంచ్ మేనేజర్ పని కుమార్ ఆధ్వర్యంలో రక్తదానం



**శ్రీ కాళహస్తి.పెన్ పవర్. ప్రతినిధి.జూన్ 13 :** శ్రీకాళహస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్‌లో రక్తదాన శిబిరాన్ని చేపట్టారు. బ్రాంచ్ మేనేజర్ పని కుమార్ ఆధ్వర్యంలో ఉద్యోగ సిబ్బంది రక్తదానం కు ముందుకు వచ్చారు. శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ వైద్య సిబ్బంది రక్తం సేకరించారు. ఏరియా హాస్పిటల్ డాక్టర్ మనీ మాట్లాడుతూ రక్తదానం చేయడం, సామాజిక బాధ్యతగా తీసుకోవాలని ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురి ప్రాణాలు కాపాడడం జరుగుతుందన్నారు. ఎస్బిఐ మేనేజర్ పని కుమార్ మాట్లాడుతూ ఖాతాదారులతో కలిసి ఉద్యోగ సిబ్బంది సేవా కార్యక్రమంలో భాగంగా రక్తదానం చేయడం జరిగింది.

## 'దక్షిణ'మూర్తి డి.టి... పళ్లెంలో దక్షిణ వేయనిదే పెన్ను కదలదు...

**ఆఫీసుని అంతరంగిక మందిరముగా భావిస్తున్న 'పిల్ల' మర్రిరాజు కార్యాలయంలో కూడా వనిత వడ్డిస్తే కానీ ముద్దముట్టడు మారాజు**



**ఓజిలి, పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 13 :** తిరుపతి జిల్లా ఓజిలి మండలం డిప్యూటీ తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న కాసుల రాజు లీలలు. భారతం, భాగవతాన్ని మించిపోతున్నాయి. సంతకం కోసం కార్యాలయానికి వచ్చిన ప్రజలకు సంతకం పెట్టాలంటే కప్పం కట్టాలంటూ రాజా శాసనం చేస్తున్న 'మనీ' రాజు. ప్రకృతి అందాన్ని , ఆస్వాదించడంలో ఈయనకు సాటి రారు ఎవ్వరు. ఎంతైనా రాజు కదా అంటూ ప్రజలు చెవుల కోరుకుంటున్నారు. ఆయనగారు చెప్పే నీతులు చూస్తే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు అనే సామెత గుర్తొస్తుందంటున్నారు ఓజిలీ మండల ప్రజలు... కాలాన్ని కాసులతో కొలుస్తూ కులాసాగా కూని రాగాలు తీస్తున్నాడు.... రెవిన్యూ డివిజనల్ అధికారి. ఓజిలి మండలంలో రెవిన్యూ కోర్టు ఏర్పాటు చేసి ప్రజా సమస్యలను తెలుసుకోవాలంటూ విజ్ఞప్తి చేస్తున్నారు మండల ప్రజలు...

## డబులింజన్ సర్కార్ దూసుకుపోతుందా

**: డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



**కడప పెన్ పవర్ జూన్ 13 :** రాష్ట్రంలో డబులింజన్ సర్కార్ దూసుకు పోతున్న దని టిడిపి నాయకులు చెప్పడం హాస్యాస్పదమని రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అప్పుల్లో దూసుకు పోతున్న దని, అభివృద్ధిలో చతికిల పడిందని ఎద్దేవా చేశారు. 2023-24 లో కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చిన గ్రాంట్ రు 34,698 కోట్లు కాగా 2024-25 లో రు 20,135 కోట్లు మాత్రమే వచ్చింది.అనగా రు 14,563 కోట్లు తగ్గింది. సంజీవినీ లాంటి ప్రత్యేక హోదా రాలేదు. రాయల సీమకు, ఉత్తరాంధ్ర కు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ రాలేదు. కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యం లో ఉక్కు కర్మాగారం నిర్మాణం కాలేదు. దుగరాజపట్నం ఓడ రేవు నిర్మాణం కాలేదు. రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్రం గ్రాంట్ ఇవ్వలేదు.అప్పు తెచ్చుకోమని చెబుతోంది. జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరం నత్త నడకన సాగుతోంది. 9, 10 షెడ్యూల్ల లోని సంస్థలు రాష్ట్రానికి రాలేదు. విశాఖ, విజయవాడ మెట్రో రైల్లు రాలేదు. 2023-24 కంటే 2024 - 25 లామూల ధన వ్యయం రు 4,413 కోట్లు తగ్గింది. ఒక్క ఏడాదిలోనే రు 1,58,604 కోట్ల అప్పు చేసింది. జిఎస్టీ వసూళ్లు అన్ని రాష్ట్రాల్లో పెరుగుతూ వుంటే మన రాష్ట్రం లో తగ్గుతూ వున్నాయి. ప్రజల కొనుగోలు శక్తి తగ్గింది. రియల్ ఎస్టేట్ భారీగా పతనమైంది. విద్యుత్ ఛార్జీలు దూసుకు పోతున్నాయ్. ఒక్క మాటలో చెప్పాలంటే రాష్ట్రంలో డబులింజన్ కూటమి ప్రభుత్వం అప్పుల్లో దూసుకు పోతోంది,అభివృద్ధిలో చతికిల పడిందని తులసి రెడ్డి అన్నారు.

## వయోవృద్ధులైన తల్లిదండ్రుల బాగోగులను కొడుకులు కూతుర్లు చూడాలి

**- లేనిచో సెక్షన్ 125 కింద భరణం వసూలు**

**- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి యం.ఎస్.భారతి**





**చిత్తూరు, పెన్ పవర్ జూన్13:** వయోవృద్ధులైన తల్లిదండ్రుల బాగోగులను చూడనటు వంటి కొడుకు,కూతురు నుండి సెక్షన్ 125 కింద భరణం వసూలు చేయడం జరుగుతుంది. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి యం.ఎస్. భారతి పేర్కొన్నారు. సుప్రీంకోర్టు మరియు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక తపోవనం వద్ద ఉన్న వయోవృద్ధుల ఆశ్రమం ను పరిశీలించి, వయోవృద్ధులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వయోవృద్ధులైన తల్లిదండ్రుల బాగోగులను చూడనటు వంటి కొడుకు,కూతురు నుండి సెక్షన్ 125 కింద భరణం వసూలు చేసి వయోవృద్ధులకు చెల్లించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు సంపాదించిన ఆస్తిని దాన పత్రంతో కొడుకులకు మరియు కూతుళ్లుకు వ్రాయించండం జరిగిన తర్వాత కొడుకులు,కూతుళ్ళు వయోవృద్ధులైన తల్లిదండ్రుల బాగోగులను సరిగా పట్టించుకొనప్పుడు తల్లిదండ్రులు 144 క్రింద కోర్టును ఆశ్రయించిన ఎడల వారు వ్రాయించిన దాన పత్రాన్ని రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు.

ఇలాంటి వాటికి సంబంధించి వయోవృద్ధులు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ లో కేసు వేసిన వాటికి సంబంధించి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఉచితంగా న్యాయ సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు జడ్జిగారు వయోవృద్ధులు ఉన్న ఆశ్రమం పరిశీలించి వారికి అందుతున్న వైద్య సేవలను పరిశీలించి, అందరికీ పెన్షన్లు వస్తున్నాయా, ఆరోగ్య పరంగాని మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయని, వయోవృద్ధులను అడిగి తెలుసుకున్నారు.మీకు ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని వారికి చూచించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు కేశవులు, మురళి, డిజేబుల్ వెల్ఫర్ వసతి గృహం స్టాఫ్ నర్స్ అరుణ, ఆశ్రమ నిర్వహణ వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు పెరేడ్ గ్రౌండులో రెండవ రోజు దశదిన యోగా శిక్షణ శిబిరం





**తిరుపతి/పెన్ పవర్/ జూన్ 13 :** జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపిఎస్.,గారి ఆదేశాలతో రెండవ రోజు దశదిన యోగా శిక్షణ శిభిరం నిర్వహించడం జరిగింది. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుపతి జిల్లా పోలీసుశాఖ వారు, డిపార్ట్మెంట్ ఆఫ్ శాంఖ్యయోగా మరియు యోగవిజ్ఞానం, రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం మరియు ఇందిరా గాంధీ రాష్ట్రీయ కళాకేంద్రం యొక్క ప్రాంతీయ కేంద్రం వారు కలసి సంయుక్త ఆధ్వర్యంలో, గౌరవనీయులు వి. హర్షవర్ధన్ రాజు, ఐ.పి.యస్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు, తిరుపతి జిల్లా వారి ఆదేశాల మేరకు, దశదిన యోగా శిక్షణ శిబిరాన్ని పోలిసు పెరేడ్ గ్రౌండులో పోలీసు ఉద్యోగుల కొరకై ప్రత్యేకముగా ఉదయం 6.30 గం. నుండి 7.30 గం. వరకు నిర్వహిస్తున్నారు. తేది, 13-06-2025, శుక్రవారం ఉదయం ఈ దశదిన యోగా శిక్షణ శిభిరాన్ని గౌరవనీయులైన శ్రీ శ్రీనివాస రావు, అదనపు ఎస్పీ ఆర్మడ్ రిజర్వుడ్, డా. కె.టి.వి రాఘవన్, రీజినల్ డైరక్టర్, ఇందిరా గాంధీ రాష్ట్రీయ కళాకేంద్రం, తిరుపతి, ప్రొఫెసర్ డి. జ్యోతి మరియు ప్రొఫెసర్ లక్ష్మీ నారాయణ, రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం, మొదలగు వారు సంయుక్తంగా నిర్వహించడం జరుగు తుంది. యోగ ప్రారంభ సభలో డి.నివాస రావు మాట్లాడుతూ ఇది ఒక అరుదైన అవకాశమని, యోగాభ్యాసము ద్వారా శారీరక ధృడత్వమును పొందడమే కాకుండా మానసిక ఒత్తిడిని కూడా తొలగించుకోవచ్చని ముఖ్యముగా పోలీసు ఉద్యోగులు, యోగా చేయడం ద్వారా వారి విధులలో ఏకాగ్రతను పెంచుకొని మరింత మెరుగైనటువంటి నైపుణ్యాన్ని ప్రదర్శించగలరని పోలిసులకు ఉద్బోధించారు. డా. శ్రీ.కె.టి.వి రాఘవన్ మాట్లాడుతూ ఈరోజు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం యోగాంధ్ర ప్రదేశ్ గా ఆవిర్భవిస్తూ, దేశం. యొక్క దృష్టిని ఆకర్షిస్తోందని, ఒకే భూమి ఒకే ఆరోగ్యం అనే ఆయుష్ మంత్రిత్వశాఖ ఇచ్చిన నినాదాన్ని అందరూ అనుసరిస్తే ప్రపంచమంతా కూడా ఎటువంటి సమస్యలనైనా ఎదుర్కొని ప్రగతి పథంలో నడుస్తుందని తెలియజేసారు. ప్రొఫెసర్ డి.జ్యోతి మాట్లాడుతూ సమాజాన్ని రక్షించేటువంటి రక్షకభటులకు యోగా ఒక రక్షణ కవచం వంటిదని, ప్రతి రోజూ యోగాభ్యాసము చేయడం వలన శారీరక మరియు మానసిక రుగ్మతలను క్రమముగా తొలగించుకోవచ్చునని, రక్షకభటులకు యోగా శిక్షణ ఇచ్చే అవకాశం కలగడం అదృష్టం అని చెప్పారు. డా. లక్ష్మీనారాయణ శిబిరంలో పాల్గొన్నటువంటి పోలీసు ఉద్యోగులకు యోగాసనములను శ్వాస-ప్రాణాయామ ప్రక్రియలను వివరిస్తూ ప్రయోగాత్మకముగా శిక్షణ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీసులందరు యోగా చేసిన తరువాత చాలా ఉల్లాసమైన మరియు ప్రశాంతమైన అనుభూతిని పొందామని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డి. శ్రీనివాసరావు ఆర్మ్డ్ రిజర్వ్ ఆర్.ఐ.లు, ఆర్ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శిలాఫలకాలు ధ్వంసం చేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారు

**- మండల మీట్లో ఎంపీపీ ధ్వజం**



**వీకోట/పెన్ పవర్/జూన్ 13 :** వైకాపా ప్రభుత్వ హయాంలో మండలంలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రారంభోత్సవ శిలాఫలకాలను తెదేపా కార్యకర్తలు ధ్వంసం చేస్తున్నారని ఎంపీపీ యువరాజ్ అధికారులపై ధ్వజమెత్తారు. మండల పరిషత్ మీటింగ్ హాల్లో శుక్రవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. పంచాయతీ రాజ్ ఏ. ఇ శ్రీనివాసులను చింతమాకలపల్లి తారు రోడ్డును ఏ అధికారంతో తొలగించావని ప్రశ్నించగా తాను తారు రోడ్డు పై ప్రజలకు అసౌకర్యంగా ఉన్న స్పీడ్ బ్రేకర్ ను మాత్రమే తొలగించాను అన్నారు. మండల పరిధిలో దాదాపు 500 శిలాఫలకాలను తొలగించారని వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని, అధికారులు తమకేమీ తెలియదని అన్నట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. వివిధ పాఠశాలల్లో గతంలో పనిచేస్తున్న వంట వారిని తీసేస్తూ టిడిపి వర్గీయు లను నియమిస్తున్నారని ఎం ఈ ఓ చంద్రశేఖర్ ను నిలదీయగా పాఠశాల కమిటీ సభ్యులు చైర్మన్ ఆదేశాలతో మార్పులు జరుగుతాయి అన్నారు. ఇందులో తమ ప్రమేయం ఏమీ లేదని జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు ఎదుట తమ నిస్సహాయతను తెలియజేశారు. అధికారులు మీరు ఏమీ చేయలేరా అని ప్రశ్నించడంతో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యను పరిష్కరించుకోవాలని తమను బాధ్యులు చేయవద్దని అధికారులన్నారు. దీంతో కోపద్రికుడైన ఎంపీపీ అధికారంలోనికి వైకాపా తిరిగి వస్తుందని ఇదే పరిస్థితి పునరావతమవుతుందని హెచ్చరించారు. అధికారులు తగిన ఫలితంఅనుభవించే పరిస్థితి వస్తుందన్నారు. మండల పరిధిలోని పలు చెరువుల్లో వైకాపా శ్రేణులు పొలాలకు మట్టి తరలించకుండా వీఆర్వోలు అడ్డుకుంటున్నారని, అధికార పార్టీ వారైతే మిన్నకుంటున్నారని ఇదేమి న్యాయమని ప్రశ్నించారు. పార్టీలకతీతంగా రైతులు మట్టి తీసుకునేందుకుగాను అనుమతించాలని జడ్పీ చైర్మన్ అధికారులకు సూచించారు. బైరుపల్లి విఆర్ఓ ఓ రైతు 25 ఏళ్ల క్రితం నాటిన మామిడి చెట్లు స్థలం చెరువు పరంబోకని అధికార పార్టీ నేతల ఒత్తిడితో ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, డిటి దృష్టికి తీసుకెళ్లారు. కేపీ బండ గ్రామం నందు 20 మంది విద్యార్థులకు ఆధార్ కార్డు లేదని దీంతో వారికి ఆ పార్ కార్డు ఇవ్వలేకపోతున్నామని, రెండు లేకపోతే ప్రభుత్వ పథకాలు అందవని నేతల చొరవ చూపాలని ఎంఈఓ కోరారు. గ్రామాల్లో త్రాగునీరు, పైపులైన్లు, నూతన మోటర్లు ఏర్పాటు, సంక్షేమ పథకాల అమలు, వీ కోట పిహెచ్సి నందు పోస్టుమార్టం ఏర్పాటు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పన తదితర అంశాలపై చర్చించారు. పలు శాఖల అధికారులు తమ శాఖలోని అభివృద్ధి కార్యక్రమాలు, రాయితీలు, చేపడుతున్న పనులు తదితరాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సలహాదారు గౌస్, ఎంపీడీవో ఈశ్వర్ అన్నా, వైస్ ఎంపీపీ లక్ష్మణ్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా అర్జునుని తపస్సు



**కార్వేటినగరం/పెన్ పవర్/జూన్ 13 :** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ తూర్పు అరుంధతి వాడలో వెలసిన మాతమ్మ ఆలయంలో శుక్రవారం ఉదయం అమ్మ వారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద హరికథ కాలక్షేపాన్ని నిర్వహించారు. రాత్రి ఆలయం వద్ద అర్జునుడు తపస్సు నిర్వహించి యుద్ధ ఘట్టాన్ని వివరించారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తిరునాళ్ల కమిటీ సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

# రైల్వే జోన్, స్టేషన్ కు మహర్దశ

**హైదరాబాద్ పెన్ పవర్:** విశాఖపట్నం రైల్వే స్టేషన్ రూపురేఖలు మారనున్నాయి.. స్టేషన్ పునర్నిర్మాణ పనులకు అడ్డంకులు తొలగిపోయాయి. కాంట్రాక్టర్ కోర్టు వివాదం పరిష్కారం కావడంతో లైన్ క్లియర్ అయ్యింది. రైల్వే స్టేషన్‌లో పనులు చేపట్టేందుకు కొత్త కాంట్రాక్టర్‌కు బాధ్యతలు అప్పగించగా.. అక్టోబరు నుంచి పనులు ప్రారంభించనున్నారు. 2027 మే నాటికి పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. విశాఖపట్నం రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని 2022లో రైల్వే మంత్రిత్వ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ బాధ్యతను ఆర్‌ఎల్‌డీఏకు అప్పగించారు.. అదే ఏడాది జూన్‌లో బిడ్డర్లతో సమావేశం కూడా నిర్వహించారు. ఈమేరకు అభివృద్ధి ఎలా చేయాలనే దానిపై ఆర్‌ఎల్‌డీఏ వివరించింది. ఆ తర్వాత ఆగస్టులో రూ.456 కోట్లతో బిడ్డింగ్ ఖరారు అయ్యింది. ప్రధాని నరేంద్రమోదీ మోదు చేతుల మీదుగా నవంబరు 2న వర్చువల్‌గా శంకుస్థాపన జరిగింది.రైల్వేస్టేషన్ పనుల్ని 36 నెలల్లో పూర్తి చేయాలని భావించారు.. ఈ ఏడాది నవంబరుకు ప్రాజెక్టు పూర్తి కావాల్సి ఉంది. ఇంతలో కాంట్రాక్టర్‌కు, ఆర్‌ఎల్‌డీఏకు మధ్య కొన్ని సమస్యలు వచ్చాయి.. ఆ వెంటనే పంచాయితీ కోర్టుకు చేరడంతో పనులు ఆగిపోయాయి. ముంబై నుంచి వచ్చిన డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్ ఈ కోర్టు కేసును పరిష్కరించడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో కొత్త కాంట్రాక్టర్‌కు బాధ్యతలు అప్పగించారు. అదనపు పనులతో కొత్త డీపీఆర్ తయారు చేసి ఢిల్లీకి పంపించారు. అక్కడ ఆమోదం ఆమోదం రాగానే అక్టోబరులో పనులు మొదలు పెట్టి 18 నెలల్లో పూర్తి చేయాలని భావిస్తున్నారు. ముందు రైల్వే స్టేషన్‌లోని ఎనిమిది ప్లాట్‌ఫారాలు పదికి పెంచాలని నిర్ణయించారు.తాజా ప్రతిపాదనల్లో వాటిని 14కి పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. కొత్తగా పెంచిన ప్లాట్‌ఫారాల కోసం జ్ఞానాపురం వైపు చెట్లను తొలగించారు. విశాఖపట్నం రైల్వే స్టేషన్ పునర్నిర్మాణ పనులు 2027 మే నాటికి పూర్తయిపోతాయనే నమ్మకం ఉందన్నారు విశాఖపట్నం ఎంపీ భరత్. కొత్త కాంట్రాక్టర్ వచ్చారని.. డీపీఆర్‌కు ఆమోదం వచ్చిన వెంటనే పనులు మొదలవుతాయన్నారు. ఈ పనుల్ని వేగంగా పూర్తిచేయాలని టార్గెట్ పెట్టుకున్నామన్నారు. ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్ (ఈపీసీ) పద్ధతిలో ఈ కాంట్రాక్టును ఇచ్చారన్నారు భరత్.

# జగన్ వర్సెస్ లోకేశ్ సోషల్ మీడియా వార్

**హైదరాబాద్ పెన్ పవర్:** సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును పోలీసులు అరెస్టు చేయడం పట్ల ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఓ ట్వీట్ చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, ఎమ్మెల్యే బాలకృష్ణకు సంబంధించిన వీడియోలను ఆయన పోస్ట్ చేశారు. గతంలో చంద్రబాబు, బాలకృష్ణ చేసిన కామెంట్లు ఇందులో ఉన్నాయి. అలాగే, నారా లోకేశ్ పలువురు అమ్మాయిలతో దిగిన ఫొటోలను కూడా వీడియో రూపంలో జగన్ పోస్ట్ చేశారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో పారదదర్శకంగా పాలన కొనసాగిందని, ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా మోసపూరితంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఏపీలో రెడ్ బుక్ పాలన నడుస్తోందని చెప్పారు. సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుని అన్యాయంగా కేసులో ఇరికించి, అరెస్టు చేశారని తెలిపారు. కూటమి పాలనలో 188 లైంగిక దాడులు జరిగాయని అన్నారు.జగన్ ట్వీట్‌పై నారా లోకేశ్ దీటుగా స్పందించారు. జగన్ సహా వైసీపీ నేతలు చేసిన కామెంట్లకు సంబంధించిన వీడియోలను ఆయన పోస్ట్ చేశారు. మహిళలంటే ఎందుకింత ద్వేషమని ప్రశ్నించారు. తనకు కాలేజీ లైఫ్ ఉందని, జగన్‌కు జైలు జీవితం ఉందని తెలిపారు. తనకు క్లాస్‌మేట్స్ ఉన్నారని, జగన్‌కు జైల్‌మేట్స్ ఉన్నారని అన్నారు.మహిళలను గౌరవించడాన్ని తాను చిన్నప్పటినుంచు నేర్చుకున్నానని, జగన్ మాత్రం కన్న తల్లితో పాటు సొంత చెల్లిని ఇంటి నుంచి గెంటేశారని, న్యాయస్థానానికి లాగారని అన్నారు. వారిపై మీడియాతో పాటు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. ఏపీలో జగన్ ఐదేళ్ల పాలన ఒక చీకటి అధ్యాయమని విమర్శించారు.

# అమరావతిపై వైఖరి మారలేదా...



**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ అధినేత, ఆయన సన్నిహితులు మాత్రం రాజధాని మ్యాటర్‌లో తమ స్టాండ్ ఏంటో చెప్పకుండానే..అనుచిత వ్యాఖ్యలతో ఇరకాటంలో పడిపోతున్నారు.కూటమి ప్రభుత్వం వన్ ఇయర్ పాలనను పూర్తి చేసుకుంది. వైసీపీ అపోజిషన్‌లోకి వచ్చి ఏడాది అవుతుంది. ఈ సంవత్సర కాలంలో పోరాడి నిలబడాల్సిన వైసీపీ ఇంకా అయోమయంలో పడిందా అంటే అవుననే టాక్ వినిపిస్తోంది. ఆ పార్టీ తప్పుల మీద తప్పులు చేస్తుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.ఎప్పుడు నిరసనలు చేయాలో..ఏ విషయంలో ఎప్పుడు ఎలా స్పందించాలో ఆలోచించకుండా..అడ్డగోలు నిర్ణయాలు, ఇష్టం వచ్చిన స్టేట్‌మెంట్లతో ఫ్యాన్ పార్టీ ఇంకా ఇరకాటంలో పడుతుందన్న ఒపీనియన్స్ వ్యక్తం అవుతున్నాయి. ఏ విషయంలో అయితే ఎక్కువగా గెలుక్కోవద్దో..అలాంటి ఇష్యూల్లోనే వైసీపీ అధినేత, ఆ పార్టీ నేతలు అవసరానికి మించి మాట్లాడుతుండటం..ఫ్యాన్ పార్టీ క్యాడర్, లీడర్లను గందరగోళంలోకి నెట్టేస్తుందట. మామూలుగా అయితే అపోజిషన్‌లోకి వచ్చాక పార్టీ బలపడటం చూస్తుంటాం.కానీ వైసీపీ మాత్రం రివర్స్ గేర్‌లో వెళ్తుందన్న టాక్ వినిపిస్తోంది. ప్రతిపక్షం నుంచి బలపడి అధికారం దిశగా ఎదగాల్సిన వైసీపీ..అమరావతి డిబేట్ ఇష్యూను సమర్థించుకునే ప్రయత్నంతో ఇంకా ఇంకా కార్నర్ అయిపోయే పరిస్థితి కనిపిస్తోంది.లేటెస్ట్ కాంట్రవర్సీ అమరావతి దేవతల రాజధాని కాదు..మరో విధమైన రాజధాని అంటూ ఓ సీనియర్ జర్నలిస్ట్ కామెంట్ చేయడం..ఆ డిస్కస్ హోస్ట్‌గా ఉన్న మరో సీనియర్ జర్నలిస్ట్ దానిని వెంటనే ఆపకపోవడం ఇప్పుడు పెద్ద ఎత్తున విమర్శలకు, కేసులకు కారణమైంది.ఆ జర్నలిస్ట్ చేసిన కామెంట్సే దుమారం లేపుతున్నాయంటే..వైసీపీ ముఖ్యనేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన కామెంట్స్ మరింత ఇష్యూ అవుతున్నాయి. పిశాచాలు కూడా ఇలా చేయరేమో.? వారిని రాక్షసులు అని కూడా అనలేం. అందరూ కలిసి సంకరం అయినట్టుంది. ఇవన్నీ కలిసి తయారైన తెగ ఏదో ఒకటున్నట్టుంది. ఆ తెగ పూనుకుంటే మాత్రమే ఇలా చేయగలదు అంటూ సజ్జల చేసిన కామెంట్స్ దుమారం లేపుతున్నాయి.సజ్జలపై చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఫిర్యాదు చేయడంతో ఈ ఇష్యూ ఇంకా ఎటువైపు టర్న్ తీసుకుంటుందోనన్న సస్పెన్స్ అయితే కంటిన్యూ అవుతోంది. కుల వివక్షకు సంబంధించిన పదం వాడిన సజ్జలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల కింద కేసు పెట్టారని కోరారు. ఇది ఇలా ఉంటే ఆ సీనియర్ జర్నలిస్ట్ అరెస్ట్‌పై వైసీపీ అధినేత జగన్ ట్వీట్ చేయడం కూడా చర్చనీయాంశంగా మారింది.జరుగుతోన్న..జరగబోయే నష్టాన్ని అంచనా వేయడంలో వైసీపీ థింక్ ట్యాంక్ కచ్చితంగా ఫెయిల్ అయిందనేది ఎనలిస్టుల అభిప్రాయం. మహిళలతో ముడిపడి ఉన్న ఇష్యూ..పైగా అమరావతి రాజధానిగా ఏపీ ప్రజల సెంటిమెంట్‌గా ఉంది. అలాంటి సెన్సిటివ్ అంశాన్ని హ్యాండిల్ చేయడంలో ఫ్యాన్ పార్టీ విఫలమైందన్న టాక్ వినిపిస్తోంది. లాస్ట్‌కు ఇప్పుడు ఈ ఇష్యూలో వైసీపీ నేతలెవరూ స్పందించేందుకు మీడియా ముందుకు రాలేని పరిస్థితి.మొదటినుంచి మూడు రాజధానుల వ్యవహారంతో అమరావతి రైతులు వర్సెస్ జగనన్నట్టుగా రాజధాని ప్రాంతంలో పరిస్థితులు ఉన్నాయి. గత ఎన్నికల్లో రాజధాని అంశం వైసీపీకి ఓటమికి కారణమైవాటిల్లో ప్రధానమైంది. అమరావతి రైతుల విషయంలో జగన్ సర్కార్ వ్యవహరించిన తీరు, ఏపీకి రాజధానే లేకుండా చేశారన్న విమర్శలతో..ఎన్నికల్లో ఘోర పరాజయం కావాల్సి వచ్చింది.ఆ తర్వాత కూడా రాజధానిపై వైసీపీ తన స్టాండ్‌ను మార్చుకున్నట్లు కనిపించడం లేదు. ప్రజాస్వామ్యంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ఏదైనా మిస్టేక్స్ చేస్తే ఎలానో సరి చేసుకుంటుంటాయి. కానీ వైసీసీ మాత్రం తెగే దాక లాగుతున్నట్లు కనిపిస్తోంది. ఇక ఆ పార్టీ నేతల్లో కొందరు అయితే అమరావతి ఒక్కటే రాజధాని అని చెప్పేస్తున్నారు. ప్రజలు అంతగా తీర్పు ఇచ్చాక మళ్లీ మూడు రాజధానుల జోలికి వెళ్లబోమని కూడా అంటున్నారు.కానీ వైసీపీ అధినేత, ఆయన సన్నిహితులు మాత్రం రాజధాని మ్యాటర్‌లో తమ స్టాండ్ ఏంటో చెప్పకుండానే..అనుచిత వ్యాఖ్యలతో ఇరకాటంలో పడిపోతున్నారు. లేటెస్ట్ ఎపిసోడ్ వైసీపీకి తీవ్ర నష్టం చేసేదే. సదరు జర్నలిస్ట్ అలాంటి వ్యాఖ్యలు చేయగానే దానికి సరైన వివరణ ఇస్తే వివాదం అంతటితో ముగిసిపోయే అవకాశం ఉండేది. కానీ సమర్థించుకునే ప్రయత్నం చేస్తుండటంతో వైసీపీపై నెగెటివ్ ఇంపాక్ట్ పడుతుంది. ఇలా ఫ్యాన్ పార్టీ వ్యూహాత్మక పొరపాటు టీడీపీకి అస్త్రంగా మారుతుంది. జరుగుతున్న పరిణామాలను ఎమోషన్‌తో కాకుండా ఎనలైజ్ చేసుకుని ముందుకు వెళ్తేనే వైసీపీకి మంచిదన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# షర్మిళకు సొంత పార్టీలోనే సెగ



**హైదరాబాద్ పెన్ పవర్:**

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిలకు సొంత పార్టీ నేతల నుంచి సెగ పుడుతుంది. వైఎస్ షర్మిల వ్యవహారశైలి నేతలకు ఎవరికీ నచ్చడం లేదు. ప్రాంతీయ పార్టీ తరహాలో జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ లోనూ అంతా తాను చెప్పినట్లే నడుచుకోవాలనుకోవడమే ఆమెకు సొంత పార్టీలో శత్రువుల సంఖ్య పెంచేలా చేస్తుంది. వైఎస్ షర్మిల కేవలం ఒక అజెండాతోనే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు స్పష్టంగా అర్థమవుతుందని నేతలు అభిప్రాయపడుతున్నారు. కేవలం జగన్ తో పాటు ఆ పార్టీ నేతలపై నిత్యం విమర్శలు చేస్తూ కాలంగడిపేస్తున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం వదిలేసి అధికారంలోని లేని పార్టీపై విమర్శలు చేయడం చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ మరింత ఓటు బ్యాంకు కోల్పోయే ప్రమాదముందని ఇప్పటికే హైకమాండ్ కు ఫిర్యాదులు వెళ్లారు, అధికార పార్టీని ఏమనకుండా... వైఎస్ జగన్ అధికారంలో ఉన్నప్పుడు విమ్మలు చేస్తే ఎవరూ పట్టించుకోరు. కానీ అధికారంలో లేనప్పుడు కూడా విమర్శలు చేయడం, ప్రస్తుత ప్రభుత్వానికి అనుకూలంగా మారుతున్నట్లు కాదా? అని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. కూటమితో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ ఎవరితో పొత్తు పెట్టుకున్నారన్నవిషయాన్ని వైఎస్ షర్మిల గమనిస్తున్నారా? అని నిలదీస్తున్నారు. జగన్ ను ఇప్పుడు తిట్టిపోసినంత మాత్రాన ప్రయోజనం ఏముంటుందని, బీజేపీతో కలసి నడుస్తున్న టీడీపీపై విమర్శలు చేయాల్సిన పరిస్థితుల్లో కేవలం జగన్ ను ఆ పార్టీ నేతలను టార్గెట్ చేయడం వైఎస్ షర్మిల అజెండా ఏంటో స్పష్టంగా తెలుస్తుందని సీనియర్ కాంగ్రెస్ నేతలు కూడా అంటున్నారువిడుదల చేసిన మార్గదర్శకాలివే అంతంత మాత్రంగా ఉన్న... ఇప్పటికే అంతంత మాత్రంగా ఉన్న కాంగ్రెస్ ఓటు బ్యాంకు వైఎస్ షర్మిల వ్యవహారశైలితో మరింత దిగజారిపోయే అవకాశముందన్న హెచ్చరికలు చేస్తున్నారు. గతంలో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఎందరో పీసీసీ చీఫ్ లు ఉన్నప్పటికీ ఇలా వ్యవహరించలేదని, వైఎస్ బిడ్డగా జనంలోకి వచ్చిన షర్మిల రాజకీయం చేయడం మానేసి కుటుంబ సభ్యులపై కసి తీర్చుకోవడానికి పదవిని అడ్డంపెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్న విమర్శలు హస్తం పార్టీ నుంచి వినిపిస్తున్నాయి. అయితే కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ కూడా ఏమీ లేని చోట ఏం చర్యలు తీసుకుంటామన్న ధోరణిలో ఉన్నారు. ఇటీవల షర్మిలపై సుంకర పద్మశ్రీ సమరాన్ని చేపట్టారు. షర్మిలకు కుటుంబ తగాదాలే తప్ప పార్టీ పట్టలేదని జిల్లాలు తిరిగి ఆరోపిస్తున్నారు.. ఏఐసీసీ మెంబర్ గా ఉన్న సుంకర పద్మశ్రీ జిల్లాల్లో పర్యటిస్తూ వైఎస్ షర్మిల కు వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తల నుంచి సంతకాలను కూడా సేకరిస్తున్నారు. కూటమి అందించిన స్క్రిప్టు ను చదువుతూ షర్మిల విమర్శలు చేస్తున్నారని, అధికార పార్టీని ప్రశ్నిచకుండా ప్రతి పక్ష పార్టీని ప్రశ్నించడమేంటని సుంకర పద్మశ్రీ నిలదీస్తున్నారు. అయితే వైఎస్ షర్మిల మాత్రం వీటిని కూడా లెక్క చేసే పరిస్థితుల్లో లేరు. తాను అనుకున్నట్లుగానే పార్టీని నడపాలన్న ఉద్దేశ్యం ఆమెలో కనిపిస్తున్నట్లుంది. కాంగ్రెస్ అధినాయకత్వం కూడా పెద్దగా ఏపీ రాజకీయాలపై దృష్టి పెట్టకపోవడం, ఏపీకి ఎవరినీ పార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జిని నియమించకపోవడం బట్టి చూస్తుంటే షర్మిల విషయంలో చర్యలు ఉండకపోవచ్చంటున్నారు. కానీ అదే జరిగితే పార్టీకి మరింతనష్టం చేకూరుతుందన్న విశ్లేషణలు బలంగా వినిపిస్తున్నాయి.

# రైతుల అకౌంట్ లో ఏడు వేలు

**హైదరాబాద్ పెన్ పవర్:**

రైతులకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు శుభవార్త తెలిపారు. అన్నదాత సుఖీభవ సాయాన్ని మూడు విడతల్లో అందిస్తామని, మొదటి విడతగా రూ.7 వేలు ఈ నెల 20న రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ఆయన ప్రకటించారు. అంతేకాకుండా, పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, ఈ మేరకు కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రైతులకు వ్యవసాయ పరికరాలు ఇవ్వలేదని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వాటిని అందిస్తోందని ఆయన పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చేసింది.. అన్నదాత సుఖీభవ పథకంపై క్లారిటీ వచ్చేసింది. రైతులకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు శుభవార్త చెప్పారు. అన్నదాత సుఖీభవ సాయాన్ని మూడు విడతల్లో ఇస్తామని.. పీఎం కిసాన్ పథకం కింద కేంద్రం ఇచ్చే రూ.2 వేలతో పాటుగా రాష్ట్రం వాటా రూ.5 వేలు కలిపి మొత్తం రూ.7 వేలు ఈ నెల 20న అన్నదాత సుఖీభవ పథకం కింద మొదటి విడతగా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పారు. మంత్రి ఏలూరు జిల్లా పెదవేగి మండలం వంగూరులో ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొన్నారు. గత ప్రభుత్వంలో రైతులకి వ్యవసాయ పరికరాలు ఇవ్వలేదని.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరికరాలు ఇస్తున్నామన్నారు.దెందులూరు నియోజకవర్గం వంగూరులో స్థానిక శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ గారు,ఎన్డీయే కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. రైతుల సంక్షేమమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుంది రైతులకు అత్యంత ముఖ్యమైన పౌర్ణమి ఏరువాక పౌర్ణమి. రాబోవు ఖరీఫ్ లో రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం. సన్న బియ్యం రకాలను ఎక్కువగా పండించాలి. కౌలు రైతులకు బ్యాంకర్ల నుండి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపడుతున్నాం. వ్యవసాయంలో యాంత్రికరణ అవసరం , రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికపరమైనటువంటి ఇబ్బందులను ఎదుర్కొంటుంది అయినా కూడా రైతులకు 24 గంటల్లోనే ధాన్యం కొలుగోలు డబ్బులను వేస్తున్నాం. జూన్ 20న అన్నదాత సుఖీభవ తొలి పెడుతూ డబ్బులను రైతుల ఖాతాలో వేస్తాం' అంటూ ట్వీట్ చేశారు.మంత్రి అచ్చెన్నాయుడు పెదవేగిలో కోకో, పామాయిల్ పంటలను పరిశీలించారు. రైతులు, కంపెనీల ప్రతినిధులతో మాట్లాడారు. పామాయిల్ తరహాలోనే కోకో గింజల కొనుగోలుకు ఒక విధానం తీసుకుంటామన్నారు అచ్చెన్నాయుడు. పంట నాణ్యంగా ఉంటేనే మంచి ధర వస్తుందని.. కంపెనీలు చెప్పే మాటలు ఆచరణలో ఉండటం లేదని రైతులు మంత్రికి వివరించారు. ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు రాయితీపై పరికరాలు ఇవ్వాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కోరారు. ఏలూరు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన 50 కిలోవాట్ల సోలార్ రూఫ్‌టాప్ ప్లాంట్‌ను మంత్రి ప్రారంభించారు.చివరి ఆకు వరకు పొగాకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు మంత్రి అచ్చెన్నాయుడు. పొగాకు పంటకు బీమా పథకాన్ని మళ్లీ మొదలు పెట్టామన్నారు. అలాగే ప్రమాద బీమాను రూ.7 లక్షలకు పెంచామని, ప్రత్యేక నిధులతో వెంటనే పరిహారం అందేలా చూస్తామన్నారు. గ్రేడ్-ఏ రకం క్వింటాకు రూ.12 వేలు, గ్రేడ్-బీ రకం రూ.5,400 ధర నిర్ణయించామన్నారు. %×జ, జీ×% సంస్థలతో 20 వేల మిలియన్ కిలోల పొగాకు కొనుగోలుకు ఒప్పందం కుదుర్చుకున్నామని.. మార్క్‌ఫెడ్ ద్వారా 75 మిలియన్ కిలోల పొగాకు కొనుగోలు చేస్తామన్నారు. రాష్ట్రంలో పొగాకు రైతులకు గిట్టుబాటు ధరకు కంపెనీలతో కొనుగోలు చేయించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంటే.. జగన్ విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పొగాకు రైతుల మధ్య పొగ పెట్టాలని చూస్తున్నారని.. రైతులు నాణ్యమైన పంటలు పండించి మంచి ధర పొందాలన్నారు.




# ఫ్లాట్లు, ప్లాట్లు కొనేవారికి జరాభద్రం

**హైదరాబాద్ పెన్ పవర్:**

ఆంధ్రప్రదేశ్‌లో ప్లాట్లు, అపార్టుమెంట్లు కొనుగోలు చేయాలనే ఆలోచనలో ఉన్నారా.. అయితే అలాంటి వారికో ముఖ్య గమనిక. అలాంటి వారికి ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ అండ్ రెగ్యులేటరీ అథారిటీ అధికారులు ముఖ్య సూచనలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ అండ్ రెగ్యులేటరీ అథారిటీలో రిజిస్టర్ కాని ప్లాట్‌లు, అపార్ట్‌మెంట్‌లు కొనుగోలు చేయొద్దని సూచించారు. ఏపీ రెరా ఛైర్మన్ సురేష్ కుమార్ ఈ మేరకు కొనుగోలుదారులకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీలో నమోదు కాకుండా కస్టమర్ల నుంచి డిపాజిట్లు సేకరించడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు.కొన్నిచోట్ల ప్రీ లాంచ్ పేరుతో కస్టమర్ల నుంచి డెవలపర్లు, బిల్డర్లు, ప్రమోటర్లు డిపాజిట్లు సేకరిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని ఏపీ రెరా ఛైర్మన్ సురేష్ కుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ అండ్ రెగ్యులేటరీ అథారిటీ అమోదం పొందకుండానే డిపాజిట్లు సేకరిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే ఎలాంటి బుకింగ్‌లు, ప్రకటనలు, మార్కెటింగ్ చేయకూడదని క్లారిటీ ఇచ్చారు.మరోవైపు రియల్ ఎస్టేట్ (రెగ్యులేషన్ అండ్ డెవలప్‌మెంట్) యాక్ట్, 2016 ప్రకారం.. భారత ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగాన్ని నియంత్రించడానికి, పారదర్శకతను పెంచడానికి, కొనుగోలుదారుల హక్కులను రక్షించడానికి రియల్ ఎస్టేట్ అండ్ రెగ్యులేటరీ అథారిటీలను ఏర్పాటు చేసింది. బిల్డర్లు, డెవలపర్లు కొనుగోలుదారులను మోసం చేయకుండా, ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసేలా పనిచేయడమే రెరా ఉద్దేశం. అలాగే రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులకు సంబంధించిన ప్లాన్‌లు, అనుమతులు, టైమ్‌లైన్ వంటి సమాచారాన్ని కొనుగోలుదారులకు అందుబాటులో ఉంచడం కూడా రెరా పని.అలాగే అన్ని రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు రెరాలో నమోదు చేయడం తప్పనిసరి. దీని ద్వారా బిల్డర్లు, డెవలపర్లు చట్టవిరుద్ధంగా డిపాజిట్ల సేకరణ చేయకుండా.. మోసాలను నివారించడమే లక్ష్యంగా రెరా పనిచేస్తుంది.

అలాగే ఏదైనా రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులో ఆలస్యం అయినా, లేదంటే నాణ్యతాపరమైన సమస్యలు ఉన్నా, ఒప్పంద ఉల్లంఘనలపై కొనుగోలుదారులు రెరాకు ఫిర్యాదు చేయవచ్చు. ఇలాంటి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించడం రెరా ఉద్దేశం. అలాగే నియమ నిబంధనలను అమలు చేసి, విశ్వసనీయతను పెంచడం ద్వారా రియల్ ఎస్టేట్ రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా రెరా చర్యలు తీసుకుంటూ ఉంటుంది.అలాగే కొనుగోలుదారులకు ప్రాజెక్టు వివరాలు, రిజిస్ట్రేషన్ స్థితి, చట్టపరమైన అనుమతుల గురించి స్పష్టమైన సమాచారం అందిస్తూ ఉంటుంది. రియల్ ఎస్టేట్ రంగంలో ఒక నిర్దిష్ట ప్రమాణాన్ని నెలకొల్పడం, మార్కెట్‌లో విశ్వాసాన్ని పెంచడం రెరా ప్రధాన ఉద్దేశం.

ప్రాజెక్ట్‌ను RERAలో నమోదు చేయకముందే డిపాజిట్లు తీసుకోవడం పూర్తిగా నిషేధం. ఇదే తరహాలో ప్రమోషన్, ప్రకటనలు, బుకింగ్‌లు కూడా చట్టానికి వ్యతిరేకం." ం %ూ్రా =జు=ూా% ఛైర్మన్, సురేష్ కుమార్ ఇదే కాకుండా, వినియోగదారుల ఫిర్యాదులను %=జు=ూా% స్వయంగా పరిశీలించి చర్యలు తీసుకునే అధికారం కలిగి ఉంది. ఇలాంటి మోసాల నుంచి మీరు ఎలా కాపాడుకోగలరు?

1. RERA వెబ్‌సైట్ (https://www.rera.ap.gov.in) ద్వారా ప్రాజెక్ట్ RERA నంబర్, లైసెన్స్ వివరాలు చెక్ చేయండి.
2. "ప్రి-లాంచ్" పేరుతో అడిగే డిపాజిట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ చెల్లించవద్దు.
3. పత్రపూర్వక ఒప్పందాలు లేకుండా ఏ డాక్యుమెంట్‌పై సంతకం పెట్టవద్దు.
4. ఒకసారి డబ్బు ఇచ్చాక సమస్యలు వస్తే RERA అధికారికంగా ఫిర్యాదు చేయండి.

వినియోగదారులకు సూచన

మీ డబ్బు, మీ భవిష్యత్తు %-% అవి మీ చేతిలోనే ఉంటాయి. సొంతింటి కలను నెరవేర్చాలంటే కచ్చితంగా బాధ్యతతో నిర్ణయాలు తీసుకోవాలి. నమ్మకమైన, RERAలో నమోదైన డెవలపర్లను మాత్రమే ఎంచుకోవాలి. తక్కువ ధర, ఫాన్సీ ప్రకటనలు, ప్రీ లాంచ్ ఆఫర్లకు ఆకర్షితులవ్వకండి. అది మీ గడచిన శ్రమ ఫలితాన్ని పోగొట్టే ప్రమాదం కలిగించవచ్చు.కొత్త ఇంటి కలను నెరవేర్చాలంటే ముందు అడుగు సరైనదిగా ఉండాలి. RERA లాంటి చట్టాలను పట్టించుకోకుండా ముందుకు వెళ్లే నిర్ణయాలు చివరకు పశ్చాత్తాపానికి దారితీస్తాయి. కనుక, మీ ఇంటి కలకు భద్రత కలిగించేలా, చట్టబద్ధంగా ముందుకు సాగండి. ఎందుకంటే%ొా% చిన్న తప్పు%ొా% గొప్ప నష్టానికి దారి తీస్తుంది!

### ఆ ఇద్దరూ జట్టులో లేరు..ఇంగ్లాండ్‌పై ఇండియా చిత్తుగా

# ఓడిపోతుంది: ఇంగ్లీష్ మాజీ స్పిన్నర్



**హైదరాబాద్ పెన్ పవర్:** జూన్ 20 నుంచి ఇంగ్లాండ్, ఇండియా జట్ల మధ్య ప్రారంభం కానున్న 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ కు వారం రోజుల్లో ప్రారంభం కానుంది. 2025-2027 టెస్ట్ సైకిల్ లో భాగంగా ఇరు జట్లకు ఇదే తొలి సిరీస్. ఈ సారి భారత్ పూర్తిగా యంగ్ స్టార్లతోనే బరిలోకి దిగుతుంది. ఇంగ్లాండ్ లాంటి పిచ్ లపై భారత యువ జట్టుకు అతి పెద్ద సవాలుగా మారనుంది. కనీసం ఇంగ్లాండ్ కు పోటీ అయినా ఇస్తారో లేదో అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించడంతో శుభమాన్ గిల్ భారత టెస్ట్ జట్టుకు కొత్త కెప్టెన్ గా ఎంపికయ్యాడు. వికెట్ కీపర్ రిషబ్ పంత్ వైస్ కెప్టెన్ గా వ్యవహరిస్తాడు. ఈ మెగా సిరీస్ కు ముందు ఇంగ్లాండ్ మాజీ స్పిన్నర్ మాంటీ పనేసర్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. 5 మ్యాచ్ ల సిరీస్ లో భారత్ కనీసం పోటీ కూడా ఇవ్వలేదని జోస్యం చెప్పాడు. పనేసర్ మాట్లాడుతూ.. " విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఆడకపోవడం ఇంగ్లాండ్ కు కలిసి వస్తుంది. భారత జట్టుకు వీరి అనుభవం మిస్ అవుతుంది. ప్రస్తుతం ఉన్న జట్టుకు ప్రతిభ ఉన్న అనుభవం లేదు. అనుభవం లేకుండా ఆడితే ఏమవుతుంది..? ఇంగ్లాండ్ ఎలా ఆడుతుందో మాకు తెలుసు. ఈ సిరీస్ లో భారత జట్టు కుప్పకూలే అవకాశం ఉంది". అని పనేసర్ తన అభిప్రాయాలను పంచుకున్నాడు. ఈ సందర్భంగా గిల్ కెప్టెన్సీ గురించి మాట్లాడుతూ అతనికి మద్దతుగా నిలిచాడు. " శుభమాన్ గిల్ మంచి కెప్టెన్ అవుతాడని నేను అనుకుంటున్నాను. అతను బాధ్యతతో బాగా బ్యాటింగ్ చేస్తాడని నేను అనుకుంటున్నాను" అని పనేసర్ అన్నాడు. గిల్ ఇప్పటివరకు 32 టెస్ట్ మ్యాచ్‌లలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. 35 యావరేజ్ తో 1,893 పరుగులు చేశాడు. 25 ఏళ్ల శుభమాన్ టెస్టుల్లో తొలిసారిగా భారత జట్టుకు కెప్టెన్సీ చేయనున్నాడు. గత రెండు సీజన్ లుగా ఐపీఎల్ లో గుజరాత్ టైటాన్స్ జట్టును విజయవంతంగా నడిపించాడు.

**ఇంగ్లాండ్ టూర్‌కు వెళ్లే భారత టెస్ట్ జట్టు:**

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్,వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, శార్దూల్ సింగ్ ఠాకూర్, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, ఆకాష్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణ, మొహమ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్

**ఇంగ్లాండ్ వర్సెస్ భారత్ 2025 టెస్ట్ సిరీస్ షెడ్యూల్**

1వ టెస్ట్: జూన్ 20-24 - హెడ్డింగ్లీ, లీడ్స్
2వ టెస్టు: జూలై 2-6 - ఎడ్జ్‌బాస్టన్, బర్మింగ్‌హామ్
3వ టెస్టు: జూలై 10-14 - లార్డ్స్, లండన్
4వ టెస్టు: జూలై 23-27 - ఎమిరేట్స్ ఓల్డ్ ట్రాఫోర్డ్, మాంచెస్టర్
5వ టెస్టు: జూలై 31-ఆగస్టు 4 - కియా ఓవల్, లండన్

## హాఫ్ సెంచరీతో స్టార్క్ పోరాటం.. WTC గెలవాలంటే సౌతాఫ్రికా టార్గెట్ ఎంతంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** లార్డ్స్ వేదికగా సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా జట్ల మధ్య జరుగుతున్న వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ క్లైమాక్స్ కు వచ్చింది. సౌతాఫ్రికా ముందు ఆస్ట్రేలియా ఛాలెంజింగ్ టార్గెట్ సెట్ చేసింది. ఓవర్ నైట్ స్కోర్ 144/8 తో మూడో రోజు ఆట ప్రారంభించిన ఆస్ట్రేలియా 207 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో సౌతాఫ్రికా ముందు 282 పరుగుల టార్గెట్ ను నిర్దేశించింది. బౌలర్లు ఆధిపత్యం చూపిస్తున్న ఈ మ్యాచ్ లో సఫారీలు ఆసీస్ పేసర్లను తట్టుకొని టార్గెట్ ఛేజ్ చేయడం కష్టంగానే కనిపిస్తుంది. ఈ రోజే మ్యాచ్ ఫలితం వచ్చినా ఆశ్చర్యం లేదు.


**హాఫ్ సెంచరీతో స్టార్క్ పోరాటం:**

8 వికెట్ల నష్టానికి 144 పరుగులతో మూడో రోజు ఆయను ప్రారంభించిన ఆస్ట్రేలియాకు ప్రారంభంలోనే ఎదురు దెబ్బ తగిలింది. 2 పరుగులు చేసిన లియాన్ కు రబడా ఎల్బీడబ్ల్యూ రూపంలో వెనక్కి పంపాడు. ఇక ఆసీస్ ఇన్నింగ్స్ ముగుస్తుందనుకున్న సమయంలో చివరి వికెట్ కు స్టార్క్ (58), హేజల్ వుడ్ (17) అద్భుతంగా పోరాడారు. సఫారీ బౌలర్లకు ఎదురొడ్డి నిలుస్తూ హాఫ్ సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ క్రమంలో ఆసీస్ ఆధిక్యం 275 పరుగులు దాటింది. స్టార్క్ తన హాఫ్ సెంచరీ పూర్తి చేసుకొని జట్టు టాప్ స్కోరర్ గా నిలిచాడు.

చివరి వికెట్ రూపంలో కంగారు పెడుతున్న ఈ జోడీని ఎట్టకేలకు మార్క్‌రం విడగొట్టాడు. 17 పరుగులు చేసిన హేజల్ వుడ్ మార్క్‌రం బౌలింగ్ లో ఔట్ కావడంతో వీరి భాగస్వామ్యానికి తెర పడింది. పదో వికెట్ కు స్టార్, హేజల్ వుడ్ జోడీ 135 బంతుల్లో 55 పరుగులు జోడించి జట్టుకు కీలక పరుగులు అందించారు. సౌతాఫ్రికా బౌలర్లలో రబడా నాలుగు వికెట్లు పడగొట్టాడు. ఎంగిడి 3.. జాన్సెన్, ముల్డర్, మార్క్‌రం తలో వికెట్ తీసుకున్నారు.

తొలి ఇన్నింగ్స్ లో ఆస్ట్రేలియా 212 పరుగులకు ఆలౌట్ కాగా.. 43/4 ఓవర్‌నైట్ స్కోరుతో గురువారం రెండో రోజు ఆట కొనసాగించిన సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 57.1 ఓవర్లలో 138 రన్స్‌కే కుప్పకూలింది. ఫలితంగా ఆసీస్‌కు 74 రన్స్ తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం దక్కింది. రెండో ఇన్నింగ్స్ లో ఆస్ట్రేలియా 207 పరుగులకు ఆలౌట్ అయింది

## గౌతమ్ గంభీర్ తల్లికి గుండెపోటు.. స్వదేశానికి టీమిండియా హెడ్ కోచ్




**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఇండియాకు పయనం అయ్యాడు. గంభీర్ తల్లి సీమా గుండెపోటుతో ప్రస్తుతం ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో ఉన్నారు. ఈ క్లిష్ట సమయంలో తన కుటుంబంతో కలిసి ఉండటానికి భారత జట్టు ప్రధాన కోచ్ స్వదేశానికి తిరిగి వచ్చారు. ఇంగ్లీష్ జట్టుతో 5 మ్యాచ్ ల సిరీస్ లో భాగంగా ఇంగ్లాండ్ లో ఉన్న గంభీర్.. తన తల్లికి అనారోగ్యం కారణంగా ఇండియాకు చేరుకున్నాడు. ఇంగ్లాండ్ టూర్ లో జరగబోయే 5మ్యాచ్ ల సిరీస్ కు ముందు గురువారం (జూన్ 12) కెంట్ లోని బెకెన్ హామ్ లో జరిగిన ప్రాక్టీస్ సెషన్ లో భారత జట్టుతో గంభీర్ లేడని పలు మీడియా సంస్థలు ధృవీకరించాయి.

ఇంగ్లాండ్‌తో భారత్ తమ తొలి టెస్టు జూన్ 20 న ఎడ్జ్ బాస్టన్ వేదికగా ఆడనుంది. ఈ మ్యాచ్ కు జరగబోయే మూడు రోజుల ముందు అనగా.. మంగళవారం (జూన్ 17) గంభీర్ తిరిగి భారత శిబిరంలో చేరే అవకాశం ఉందని తెలుస్తుంది. దీంతో శుక్రవారం (జూన్ 13) కెంట్‌లో ప్రారంభమయ్యే భారత ఇంట్రా-స్క్వాడ్ మ్యాచ్ చూడటానికి 43 ఏళ్ల గంభీర్ అందుబాటులో ఉండట్లేదు. బౌలింగ్ కోచ్ మోర్న్ మోర్కెల్, అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డోస్‌చేట్ నాలుగు రోజుల పాటు జరగబోయే ఈ మ్యాచ్ కు అందుబాటులో ఉంటారు. ఈ మ్యాచ్‌లో ఆటగాళ్ళు ఎలా రాణిస్తారో గమనించి.. గంభీర్ యునైటెడ్ కింగ్‌డమ్‌కు తిరిగి వచ్చిన తర్వాత అతనికి వారి అభిప్రాయాన్ని తెలియజేస్తారు.ఇండియా ఎ జట్టు తరఫున ఆడుతున్న ఎనిమిది మంది సీనియర్ ఆటగాళ్లు ఇప్పటికే ఇంగ్లాండ్ లయన్స్‌తో రెండు వార్మప్ మ్యాచ్‌లు ఆడారు. రెండ టెస్ట్ మ్యాచ్ లు డ్రాగా ముగిశాయి. టెస్ట్ సిరీస్‌కు ముందు గంభీర్, కొత్త కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ తుది జట్టును అంచనా వేయడానికి ఈ మ్యాచ్ ఆటగాళ్లకు కీలకం కానుంది. కెఎల్ రాహుల్, కరుణ్ నాయర్, యశస్వి జైస్వాల్ ఇంట్రా-స్క్వాడ్ గేమ్‌లో ఎక్కడ ఆడతారో ఇంకా తెలియలేదు.



**భూల్ చుక్ మాఫ్ కోసం వామికా చేసిన మార్పు అభిమానులను ఆశ్చర్యపరిచింది**






**అంజలి గ్లామరస్ లుక్‌లో అబ్బురపరిచింది**

# మగాళ్లు అలా చూడటం ఆస్వాదిస్తానంటోంది!

వివాహం పై ఎవరి అభిప్రాయం వారిది. ఇండస్ట్రీలో పెళ్లి చేసుకోని సెలబ్రిటీలు చాలా మంది ఉన్నారు. పెళ్లికి చేసుకుని విడిపోయిన రాంగోపాల్ వర్మ, పెళ్లి చేసుకుని పెళ్లి చేసుకోవద్దని యువతకు సలహాలిచ్చే పూరి జగన్నాథ్ బ్యాచిలర్ లైఫ్ గురించి ఎంతో గొప్పగా చెబుతుంటారు. కొన్నాళ్లు ఉండిపోయే జీవితానికి పెళ్లి అవసరం లేదని ఎంతో ఓపెన్ గా చెబుతుంటారు. ఇదే తరహాలో హరీష్ శంకర్ కూడా ఓ సందర్భంలో మాట్లాడారు.వీళ్ల వ్యాఖ్యల్ని సమర్థించిన వారు చాలా మంది ఉన్నారు. వీళ్లలో మహిళా సెలబ్రిటీలు మినహాయింపు కాదు. పెళ్లి లేకుండా ఉన్న నటీమణులు చాలా మంది ఉన్నారు.

అందులో బాలీవుడ్ నటి దివ్యా దత్ ఒకరు. ఇటీవలే ఆమె 40 ఏళ్లు వచ్చినా ఇంకా పెళ్లి ఎందుకు చేసుకోలేదు? అనే ప్రశ్న ముందుకెళ్లింది. అందుకు ఆమె ఇలా స్పందించింది. మంచి వ్యక్తిదొరికితే వివాహం చేసుకోవడం మంచిదే.అదే పెళ్లి లేకపోతే జీవితం ఇంకా అందంగా ఉంటుందని నమ్ముతాను. అందుకే పెళ్లికంటే మిమ్మల్ని మీరు ప్రేమించుకోవడం మంచిదని చెబుతాను. నాపై చాలా మంది పురుషులు శ్రద్ధ పెడుతుంటారు. నన్ను తదేకంగా చూస్తుంటారు. నేను వాటిని ఆస్వాదిస్తాను. కానీ అక్కడ కరెక్ట్ అయితేనే రిలేషన్ ఉండాలి. ఒక వ్యక్తి మీ చేయి పట్టుకుని ఉంటాడని భావించాలి. నమ్మాలి.ఒకవేళ అలా జరగలేదంటే పరిస్థితి ఏంటి? అందుకే నా కోసం నేను ఉన్నా. నాతో ప్రయాణం చేసే సహచరుడిగా ఉండటానికే ఇష్టపడతా. అలా లేకపోయినా నేన సంతోషంగా ఉండగలను. నా ప్రాణ స్నేహితుడు అందంగా ఉండి ఎందుకు పెళ్లి చేసుకోలేదు? అంటే ఆ స్టేజ్ ఎప్పుడో దాటిపోయానని చెప్పా - అంది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com